FOR ADS.......
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :126 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ శనివారం- 27 -డిసెంబర్ - 2025

# శరవేగంగా విశాఖ ఫిషింగ్ హార్బర్ నవీకరణ పనులు



రోజుకు రూ.10 కోట్ల మేర వ్యాపార లావాదేవీలు!

దేశంలోనే మూడో అతిపెద్ద సముద్ర తీర ప్రాంతాన్ని కలిగిన ఏపీ

కేంద్రం సహాయంతో వేగంగా చేపలరేవు నవీకరణ పనులు

రేవులో దాదాపు 700 మర పడవలు, 1000 ఇంజిన్ బోట్లు

దేశంలోనే మూడో అతిపెద్ద సముద్ర తీర ప్రాంతాన్ని కలిగి ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్?. అందులోనూ విశాఖ ఓడరేవుకి మాత్రం అతి పురాతన చరిత్ర ఉంది. అందులోనే భాగమైన విశాఖ చేపలరేవులో రోజుకు దాదాపు రూ.10 కోట్ల మేర వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగానైనా దాదాపు పది వేల మంది స్వయంగా ఉపాధి పొందుతున్నారు. 50 నుంచి 60 రకాల చేపలు: తూర్పు తీరంలో లభ్యమయ్యే 50 నుంచి మిగతా..2లో

# రైతు భరోసా నిలిపివేస్తారనే ప్రచారంపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వం



సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్న

ప్రచారాన్ని ఖండించిన ప్రభుత్వం

ఇలాంటి ప్రచారం దురుద్దేశంతో కూడుకున్నదని

ఫ్యాక్ట్ చెక్ విభాగం పోస్టు

వాణిజ్య వినియోగంలో ఉన్న భూముల గురించే

శాటిలైట్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను ఖండిస్తూ, ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పింది. మిగతా..2లో

# అభివృద్ధి వదిలేసి బూతులు తిట్టుకుంటున్నారు




- తెలంగాణలో అభివృద్ధిపై చర్చ జరగడం లేదన్న బండి సంజయ్
- అధికార, ప్రతిపక్షాలు బూతుల పురాణం అందుకున్నాయని విమర్శ
- ప్రజలు పాలన కోరుకుంటే గలీజ్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపణ
- ఉద్యోగాలు, పెట్టుబడులే రాష్ట్రావసరమన్న కేంద్ర సహాయ మంత్రి

# తెలంగాణ రైతుభరోసా పథకం

# ఆ దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

- రైతుభరోసా పథకం నిలిపేస్తున్నారంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం!
- ఆ వార్తలను ఖండించిన తెలంగాణ ప్రభుత్వం
- అలాంటివి నమ్మొందంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసిన తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం




హైదరామాద: : తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతోన్న ప్రచారాన్ని ప్రభుత్వం ఖండించింది. ఇందులో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఇలాంటి వార్తలు పూర్తిగా నిరాధారం, అవాస్తవం, దురుద్దేశంతో కూడినవేనని పేర్కొంటూ తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన ఫ్యాక్ట్ చెక్ విభాగం సోషల్? మీడియా'ఎక్స్'లో పోస్టు పెట్టింది. ఆ పోస్టులో ఏముందంటే? రైతుభరోసా పథకాన్ని నిలిపివేయట్లేదు : రైతు భరోసా కింద తెలంగాణలో దాదాపు 65 లక్షల మందికి పైగా అన్నదాతలు లబ్ధి పొందుతున్నారని, ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయడంలేదని ఫ్యాక్ట్? చెక్? విభాగం పేర్కొంది. ప్రస్తుతం సంబంధిత జిల్లా కమిటీలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేవిధంగా చూసేందుకు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించింది. అలాగే, ఆర్థిక శాఖ సైతం లబ్ధిదారులకు చెల్లింపులు చేసేందుకు వారి జాబితాను సిద్ధం చేసి తిరిగి తనిఖీ కూడా నిర్వహిస్తోందని ఫ్యాక్ట్ చెక్ విభాగం పోస్టు చేసింది.


# కీలక నేతలతో భేటీ అయిన కేసీఆర్.. వేడెక్కుతున్న తెలంగాణ రాజకీయం

- ఫామ్ హౌస్ లో కేటీఆర్, హరీశ్ తదితరులతో కేసీఆర్ భేటీ
- అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ
- ఫోన్ ట్యాంపింగ్ అంశంపై కూడా చర్చ జరిగినట్టు సమాచారం



హైదరాబాద్: తెలంగాణలో రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ యాక్టివ్ మోడ్‌లోకి వెళ్లారు. వరుస సమావేశాలు, నేతలతో మంతనాలు, వ్యూహాత్మక నిర?యాలతో ఆయన రాజకీయాల్లో దూకుడు పెంచుతున్నారు. ముఖ్యంగా శాసనసభ సమావేశాలు సమీపిస్తున్న వేళ, పార్టీని మళ్లీ పోరాటానికి సిద్ధం చేసే దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ఈరోజు కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు మిగతా..2లో

# జలాంతర్గామిలో ప్రయాణించనున్న రాష్ట్రపతి




ఢిల్లీ : దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. డిసెంబరు 28న కరా?టకలోని కర్వార్ హార్బర్ నుంచి సీ సార్టీ చేయనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం రాష్ట్రపతి భవన్ ప్రకటించింది. శనివారం నుంచి నాలుగు రోజుల పాటు ఆమె గోవా, ఝూర?ండ్, కరా?టకలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలోనే జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. రెండు నెలల క్రితం కూడా రాష్ట్రపతి ఇలాంటి సాహసమే చేశారు. రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేశారు. హరియాణాలోని మిగతా..2లో

# జెన్-జీ'పై నాకు గొప్ప నమ్మకముంది

# మీరు దేశాభివృద్ధికి కృషి చేయాలి

- జెన్-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నా
- క్రమశిక్షణతో, కష్టపడి మీరు దేశాభివృద్ధికి కృషి చేయాలి- మోదీ సూచన



ఢిల్లి : జెన్?-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నానని, వారు కష్టపడి పనిచేసి, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తద్వారా వికసిత్? భారత్? లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. యువతకు వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. శుక్రవారం 'వీర్? బాల్? దివస్?' సందర్భంగా జరిగిన జాతీయ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ మేరకు యువతను ప్రోత్సహించారు. వయస్సుతో సంబంధం లేకుండా పెద్ద సవాళ్లను ఎదుర్కోవాలని మోదీ యువతకు సలహా ఇచ్చారు. "మీరు అందరూ జెన్?-జీ, జెన్?-ఆల్ఫా తరంవారు. మిగతా..2లో

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని ఖండించిన భారత్

మైనార్టీలపై దాడులు ఆందోళనకరమన్న భారత విదేశంగా శాఖ

బంగ్లాదేశ్‌లో హిందువులపై

దాడిపై స్పందించిన భారత్




ఢిల్లి : బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై కొనసాగుతున్న హింసాత్మక దాడుల పట్ల భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా ఇతర మైనారిటీ వర్గాలపై తీవ్రవాద శక్తులు దాడులు చేస్తున్నాయని, వీటిని ఖండిస్తున్నట్లు పేర్కొంది. రాజకీయ హింస, మీడియా అతిశయోక్తి అనే నెపతంతో మిగతా..2లో

# అగరుబత్తీల తయారీలో కీలక మార్పులు




- బీఐఎస్ కొత్త ప్రమాణాలు విడుదల
- పలు హానికర రసాయనాలు, సువాసనల వాడకంపై నిషేధం
- నాణ్యమైన ఉత్పత్తులకు బీఐఎస్ స్టాండర్డ్ మార్క్
- భారత ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో పెరగనున్న ఆదరణ

# విద్యార్థులు దేశాన్ని లీడ్ చేయాలి




విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి సూచించారు. తానూ నిమ్మకూరు రావడం స్వీట్ మెమరీ అని.. ఇది మా తాత లక్ష్మయ్య ఊరని చెప్పుకొచ్చారు. చిన్నప్పుడు సెలవులు వస్తే అమ్మ, తమను నిమ్మకూరు పంపించేదని అన్నారు.

- నిమ్మకూరులో గురుకుల పాఠశాలను సందర్శించిన నారా భువనేశ్వరి
- గురుకుల విద్యార్థులకు మార్గదర్శనం
- రూ.3.50 కోట్లతో నిర్మించిన హాస్టల్ భవనం ప్రారంభం
- నిమ్మకూరు నా స్వీట్ మెమరీ: బాల్య జ్ఞాపకాలు పంచుకున్న భువనేశ్వరి
- విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు: నారా భువనేశ్వరి

# ఢిల్లీకి బయలుదేరిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో రేపు ఉదయం సీడబ్ల్యూసీ కీలక సమావేశం

మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం

దేశంలోని రాజకీయ పరిస్థితులు సహా వివిధ అంశాలపై చర్చించనున్న సీడబ్ల్యూసీ



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం దేశ రాజధాని ఢిల్లీకి పయనమయ్యారు. రేపు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రేవంత్ రెడ్డి కూడా పాల్గొంటున్నారు. ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఏఐసీసీ కార్యాలయం ఇందిరా భవన్‌లో రేపు ఉదయం 10.30 గంటలకు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభం కానుంది. ఈ సమావేశంలో, దేశవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ పరిస్థితులు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు, రాబోయే ఎన్నికలు, పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నట్లు సమాచారం. కరా?టక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తదితరులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

# ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్ కు ఊరట




- పవన్ కల్యాణ్ వ్యక్తిగత హక్కులకు ఢిల్లీ హైకోర్టు రక్షణ
- ఆయన పేరు, ఫోటో, వాయిస్‌ను వాణిజ్యపరంగా వాడొద్దని ఆదేశం
- ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి సంస్థలకు కీలక సూచనలు
- ఏఐ, డీప్‌ఫేక్‌ల ద్వారా కంటెంట్ సృష్టిపైనా ఆంక్షలు
- ఫ్యాన్ పేజీలకు మినహాయింపు... స్పష్టమైన డిస్‌క్లెయిమర్ తప్పనిసరి

# సంపాదకీయం

## ఏమైంది ఆ స్వదేశీ నినాదం

ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74శాతం నుంచి 100శాతానికి పెంచడాన్ని దేశీయ కంపెనీలు గానీ, ప్రజానీకం గానీ కోరుకోలేదు. కేవలం విదేశీ పెట్టుబడికి తలొగ్గి కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నది. పంద్రాగస్టు సాక్షిగా ప్రధానమంత్రి ఇచ్చిన స్వదేశీ నినాదాన్ని బేఖాతరు చేస్తూ, భారత ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యం చెలాయించుకొమ్మంటూ విదేశస్థులకు పార్లమెంట్ ఆహ్వానాన్ని పలికింది. అందుకేనేమో విదేశీ కంపెనీలు భారత్‌లో ఇన్సూరెన్స్ వ్యాపారం చేసుకోవచ్చనే చట్టం తయారవుతున్న సందర్భంలో ప్రధానమంత్రి విదేశీ యాత్రలో ఉన్నారు! ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74శాతం నుంచి 100శాతానికి పెంచడం వల్ల విదేశీ కంపెనీలకు పెద్ద మొత్తంలో అవకాశం (యాక్సెస్) లభిస్తుంది తప్ప, దేశీయ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఎలాంటి లాభమూ ఉండదు. ఇప్పుడున్న 74శాతం ఎఫ్‌డీఐ పరిమితిని ఏ ఒక్క ప్రైవేట్ కంపెనీ పూర్తిగా వినియోగించుకోలేదు. విదేశీ భాగస్వామ్య కంపెనీలు తమకు లభించిన అనుమతి ప్రకారం ఇండియా భాగస్వామితో ప్రారంభించిన కంపెనీలో 74శాతం విదేశీ పెట్టుబడినీ తీసుకురాలేదు. 25 ప్రైవేట్ కంపెనీలలో కలిపి ఇప్పటి వరకు సగటున కేవలం 32.6శాతం మాత్రమే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉన్నాయి. ఇప్పుడు ఈ ఎఫ్‌డీఐల పరిమితి 100శాతానికి పెంచడం ద్వారా మూడు ప్రమాదాలు పొంచి ఉన్నాయి: 1) విదేశీ కంపెనీలకు స్వదేశీ కంపెనీలు తమ వాటా మొత్తాన్ని అమ్ముకొని ధారాదత్తమైపోవచ్చు. 2) వందశాతం విదేశీ పెట్టుబడితో ఏర్పడబోయే కొత్త ప్రైవేట్ కంపెనీలతో భారత ఇన్సూరెన్స్ మార్కెట్‌పై విదేశీ కంపెనీల ప్రాబల్యం పెరుగుతుంది. 3) భారతదేశ ప్రజల పొదుపుపై విదేశీ కంపెనీల ఆధిపత్యం మరింత పెరుగుతుంది. దేశీయ కంపెనీలు గానీ, లేదా ప్రజానీకం గానీ ఈ పెంపును కోరుకోలేదు. కేవలం విదేశీ పెట్టుబడికి తలొగ్గి కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నది. అంతర్జాతీయ పెట్టుబడి అజమాయిషీ మన దేశంపై ప్రబలంగా ఉందనడానికి ఇది ఇదర్శనం. ఈ ఎఫ్‌డీఐ పెంపు ద్వారా 'సబ్ కా బీమా' సాధించడమనే నినాదం అర్థరహితం. అందరికీ బీమా సౌకర్యాన్ని అందివ్వాలంటే ప్రజల చేతిలో కొనుగోలు శక్తి పెరగాలి తప్ప, విదేశీ కంపెనీలొచ్చి పాలసీలను అమ్మడానికి ప్రయత్నిస్తే జరగదు. పైగా పట్టణ వ్యాపారమంతా విదేశీ కంపెనీలకు ధారాదత్తమయ్యే ప్రమాదముంది. భారతదేశంలో ప్రారంభం కానున్న విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీలను పూర్తిగా గ్రామీణ ప్రాంతాలలోనే పనిచేయవలసిందిగా ఆదేశిస్తే తప్ప గ్రామీణ ప్రాంతాల్లో ఇన్సూరెన్స్ విస్తరించే అవకాశమే లేదు. ఇక పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడుతున్నప్పుడు, విదేశీ కంపెనీలు తమ లాభాలను తమ దేశాలకు తరలించుకుపోకుండా చూస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. దీనిని రిపాట్రియేషన్ క్లాజ్ అంటారు. నిజానికి 2021 కన్నా ముందు, అనగా ఎఫ్‌డీఐల పరిమితి 49శాతం వరకే ఉన్నప్పటి వరకు, ఈ రీపాట్రియేషన్ క్లాజ్ వర్తించేది. 2021 తర్వాత దీనికి చరమగీతం పాడారు. ఇప్పుడున్న నిబంధనల ప్రకారం విదేశీ కంపెనీలు తాము తీసుకొచ్చిన పెట్టుబడి తరలించడానికి వీలు లేదు కానీ, ఆర్జించిన లాభాలను ఎప్పుడైనా తరలించుకుని పోయే వెసులుబాటు ఉన్నది. 'ప్రజలు దేన్నైనా నమ్ముతారు, వెరిఫై చేసుకోరు' అనే ఒక అంచనాతో పాలకులు ఇలాంటి ప్రకటనలు చేస్తుంటారు. 2000 సంవత్సరంలో... ప్రైవేట్ కంపెనీలకు భారత ఇన్సూరెన్స్ మార్కెట్‌లో అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్న సందర్భంలో, ఆ నిర్ణయాన్ని సమర్థిస్తూ పలు వాదనలు ముందుకువచ్చాయి. భారతదేశంలో ఇన్సూరెన్స్ విస్తరణ చాలా తక్కువగా ఉన్నదనీ, అందుచేత ప్రైవేట్ కంపెనీల ఆగమనంతో దానిని పెంచవచ్చుననీ కొందరు అన్నారు. కొత్త కంపెనీల ఆవిర్భావంతో ఎంతోమందికి ఉపాధి కల్పించవచ్చు అని కూడా అన్నారు. పోటీతత్వం పెరిగి పాలసీ ప్రీమియంల రేట్లు తగ్గి, అవి మరింతగా సామాన్యులకు అందుబాటులోకి వస్తాయన్నారు. కానీ పాతికేళ్ళ క్రితం 3.1శాతం ఉన్న ఇన్సూరెన్స్ విస్తరణ ఈనాటికీ అదేస్థాయిలో 3.5శాతం దగ్గర తచ్చాడుతున్నది. ఉపాధి కల్పన, పోటీతత్వం ద్వారా రేట్లు తగ్గడం అన్న వాదనలు ఏవీ నిజరూపం దాల్చలేదు. ఎందుకంటే ప్రైవేట్ కంపెనీలు ఏవీ పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడానికి ముందుకు రాలేదు. మహా అయితే ఏజెంట్ల సంఖ్యలో కొంత పెరుగుదల ఉన్నది. కానీ ఎల్ఐసీ ఏకస్వామ్యమే కొనసాగినా ఇదే స్థాయిలో ఏజెంట్ల రిక్రూట్‌మెంట్ జరిగి ఉండేది. ప్రైవేట్ కంపెనీల్లో విదేశీ కంపెనీలు భాగస్వాములుగా 25 సంవత్సరాల నుంచి పని చేస్తున్నాయి. దఫదఫాలుగా 26శాతం నుంచి 2015లో 49శాతానికి, 2021లో 74శాతానికి ఎఫ్‌డీఐల పరిమితిని పెంచినప్పటికీ ఫలితాలు ఆశించినంతగా రాలేదు. ఏదేమైనా ఆగమేఘాల మీద దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా నిలిచే ఇన్సూరెన్స్ చట్ట సవరణను పూర్తిచేశారు. దీనివల్ల ప్రజల పొదుపులపై విదేశీ సంస్థల ప్రభావం ఎక్కువగా పడుతుంది. ప్రతి ఏటా రూ.10,00,000కోట్లకు పైబడి కొత్త ఇన్సూరెన్స్ వ్యాపారం

## రక్షా కవచం... ఆరావళి!



ఆరావళి పర్వత శ్రేణుల్లో గనుల తవ్వకాలపై కొన్నాళ్లుగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో అక్కడ కొత్తగా మైనింగ్ లీజులను మంజూరు చేయవద్దని సంబంధిత రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. అదే సమయంలో ప్రకృతికి నష్టంచేయకుండా ఆరావళి ప్రాంతాల్లో తవ్వకాలు చేపట్టేందుకు సమగ్ర, శాస్త్రీయ నిర్వహణ ప్రణాళికను రూపొందించాలని భారత అటవీ పరిశోధన, విద్యా మండలిని కోరింది. ఆరావళిలో ఎలాంటి తవ్వకాల మూలంగానైనా పర్యావరణానికి నష్టం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హరియాణా, రాజస్థాన్, గుజరాత్‌ల గుండా విస్తరించిన ఆరావళి పర్వత శ్రేణి ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనది. ఈ పర్వతాలు థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక మేఘాలు దిల్లీని కమ్మేయకుండా అడ్డుకుంటాయి. దిల్లీతోపాటు నాలుగు రాష్ట్రాల్లో భూగర్భ జలమట్టాలను కాపాడతాయి. వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని ఇస్తాయి. జీవవైవిధ్యాన్ని రక్షిస్తాయి. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ పర్వతాలలో అడ్డూఆపూ లేకుండా గనుల తవ్వకం కొనసాగుతూ మొత్తం పర్వతశ్రేణికి ముప్పుతెస్తోంది.

### తప్పిపారేస్తే వినాశనమే


ఆరావళి పర్వతాలను రక్షించుకోవాలనే ఉద్యమం సుప్రీంకోర్టు వరకు చేరింది. ఆరావళి శ్రేణిలో కొండ అంటే ఏమిటో కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నిర్వచనాన్ని ఆమోదించింది. చుట్టూ ఉన్న ప్రదేశంకన్నా కనీసం 100 మీటర్ల ఎత్తయిన ప్రాకృతిక స్వరూపాన్ని కొండగా పేర్కొంది. 500 మీటర్ల పరిధిలో అలాంటి కొండలు రెండు ఉంటే అది పర్వత శ్రేణి అవుతుందని నిర్వచించింది. ఇలాంటి కొలతలు ఆరావళి పర్వతాలకు, అక్కడి జీవావరణానికీ ముప్పుతెస్తాయని దిల్లీ, ఉదయ్‌పూర్ తదితర చోట్ల నిరసనలు చెలరేగాయి. అయితే, గతంలో పొంతనలేని నిర్వచనాల వల్ల ఆరావళిలో గనుల తవ్వకం యథేచ్ఛగా సాగిందనీ, అంతూపొంతూ లేకుండా కోర్టు వ్యాజ్యాలు జరిగాయనీ, ఇప్పటికైనా సుప్రీంకోర్టు స్పష్టమైన నిర్వచనమివ్వడం స్వాగతించాల్సిన అంశమని కొన్ని వర్గాలు వాదిస్తున్నాయి. అదే సమయంలో జీవావరణానికి చట్టపరమైన నిర్వచనం పేరిట పరిమితులు విధించరాదనే వాదమూ బలంగా వినిపిస్తోంది. భూవినియోగానికి సంబంధించి నియమ నిబంధనలను రూపొందించడానికి ప్రభుత్వం శాస్త్రీయ మ్యాపింగ్‌ను చేపడుతుంది. దీనికి జీఐఎస్, భౌగోళిక స్థానాల ఎత్తుకు సంబంధించిన డిజిటల్ నమూనాలను, కొండలు, లోయల కాంటూర్ సర్వేలను ఉపయోగిస్తారు. ఈ మ్యాపింగ్ ద్వారా సంరక్షించుకోవాల్సిన స్థలాలను గుర్తించి, అక్కడ గనుల తవ్వకం జరగకుండా నివారించవచ్చు. కానీ, ఫలానా ఎత్తులో ఉన్న ప్రాకృతిక ప్రదేశాలను మాత్రమే కాపాడుకోవాలనే భావన తాజా నిర్వచనంతో వ్యక్తమవుతోందని పర్యావరణ సంరక్షకులు నిరసిస్తున్నారు. ఆరావళి శ్రేణిలో 100 మీటర్లకన్న తక్కువ ఎత్తున్న గుట్టలు, కొండవాలులు కూడా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూమిలోకి ఇంకింపజేస్తాయి, భూసారాన్ని, జంతువృక్ష జాతులను రక్షిస్తాయి. ఉష్ణోగ్రత సమతుల్యతను కాపాడతాయి. యావత్ ఆరావళి శ్రేణిలోని చిన్నాపెద్ద కొండలు, గుట్టలు, లోయలు ఉమ్మడిగా సంరక్షణ బాధ్యత నిర్వహిస్తాయి.

ఆరావళి పర్వతాలు హిమాలయాలకన్నా పురాతనమైనవి. లక్షల సంవత్సరాలుగా గాలీవానల కోత వల్ల అవి చిన్నచిన్న కొండలు, గుట్టలు, లోయలుగా మిగిలాయి. ఈ కొండల్లోని పగుళ్ల ద్వారా వాన నీరు కిందకు ఇంకి చుట్టుపక్కల బావులకు జలధారను అందిస్తోంది. ఈ పర్వతాలలో పుట్టే సెలయేళ్లు, భూగర్భ వాహినులు రాజస్థాన్, హరియాణా ప్రజలకు వేసవిలోనూ తాగు, సాగు నీటిని అందిస్తున్నాయి. ఈ లక్షణాలను గుర్తించకుండా ఆరావళిలో ఫలానా ఎత్తుకే చట్టపరమైన సంరక్షణను పరిమితం చేయడం సబబు కాదు. వాతావరణ మార్పుల నుంచి భూమిని రక్షించుకోవాల్సిన ఈ సమయంలో ఇలాంటి అరకొర నిర్వచనాలు మంచికన్నా చెడునే ఎక్కువ చేస్తాయి. తక్కువ ఎత్తు ఉన్న కొండలు, గుట్టలు వర్షపు నీరు వరదెత్తకుండా కాపాడతాయి. నీటిని పల్లపు ప్రాంతాలకు మళ్లించి అక్కడి ప్రజలకు జీవనాధారమవుతాయి. దుమ్మును అడ్డుకుని స్థానికంగా వాతావరణాన్ని చల్లబరుస్తాయి. 100 మీటర్లకన్నా తక్కువ ఎత్తున్న కొండలు, గుట్టలను తవ్వేయడానికి తాజా నిర్వచనాన్ని ఉపయోగించుకుంటే స్థానిక జన సమూహాలకు, జంతు, వృక్షజాతులకు తీరని హాని తప్పదు. వర్షాభావ పరిస్థితుల్లో తాగు నీటి కొరత ఏర్పడుతుంది, అతివృష్టి సమయాల్లో వరద ముంపు వచ్చిపడుతుంది.

### దిల్లీకే నష్టం ఎక్కువ!

1.44 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని ఆరావళి పర్వత శ్రేణిలో 0.2 శాతం భూభాగం మాత్రమే గనుల తవ్వకం వల్ల ప్రభావితమవుతుందనే వాదన ఒకటి వినవస్తోంది. శాస్త్రీయ మదింపు లేకుండా మరే కొత్త మైనింగ్ లీజులు ఇవ్వబోమని హామీలూ వినిపిస్తున్నాయి. కానీ, చట్టపరమైన రక్షణను నిర్దిష్ట ఎత్తులో ఉన్న పర్వత ప్రాంతాలకు మాత్రమే వర్తింపజేయడం వల్ల మిగతా చోట్ల పర్యావరణ విధ్వంసం జరిగిపోవచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఒక్క రాజస్థాన్‌లోని ఆరావళి పర్వతాల్లోనే వెయ్యికి పైగా గనుల్లో తవ్వకాలు సాగుతున్నాయి. ఆరావళిలో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటే, అన్నింటికన్నా ముందు భారీ నష్టం చవిచూసేది దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతమే. ఆరావళి పర్వతాలు గాలి నాణ్యతను, గాలులు వీచే దిశను, భూగర్భ జల మట్టాలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ విధంగా దేశ రాజధాని ప్రాంతానికి గొప్ప మేలు చేస్తున్నాయి. ఆరావళిలో పుట్టే బనస్, సాహిబి నదులు యమునా నదిలో కలుస్తాయి. సబర్మతి గుజరాత్ గుండా ప్రవహిస్తుంది. చట్టపరమైన సడలింపులు లభిస్తే ఆరావళి పర్వత పాదాలలో భవన నిర్మాణం ఊపందుకుని చెట్టూచేమ అదృశ్యమవుతాయి. భూగర్భ జలమట్టాలు దెబ్బతింటాయి. ఇది పట్టణ ప్రాంతాలకు తాగు నీటినీ, గ్రామాలకు సాగునీటినీ హరించేస్తుంది. ఇప్పటికే వాతావరణ మార్పుల దుష్పరిణామాలను అనుభవిస్తున్న ఆరావళి పరిసర రాష్ట్రాలకు ఇది మరింత దారుణమైన నష్టం కలిగిస్తుంది. నీటిని పీల్చుకుని నిల్వజేసి ఏరులు, నదులుగా, భూగర్భ జలంగా అందించే సహజ స్పాంజీలైన ఆరావళిలో విధ్వంసం జనసమూహాలకు వినాశంగా పరిణమిస్తుంది. కాబట్టి ఆరావళికి సంబంధించి ఈ పర్యావరణ, జీవావరణ అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. ఒక ప్రదేశం ఎత్తుతోపాటు ఆ ప్రదేశం తన పరిసరాల్లోని జన సమూహాలకు ఎంతగా ఆధార మవుతోందనే అంశానికీ ప్రాధాన్యమివ్వాలి.

## డేంజర్‌లో బయో మెడికల్ వ్యర్థాలు




ప్రపంచవ్యాప్తంగా వైద్యసేవలు, ప్రయోగశాల పరిశోధనలు, బయోటెక్నాలజీ కార్యకలాపాలు విస్తరించడంతో బయోమెడికల్ వ్యర్థాల ఉత్పత్తి రోజురోజుకు పెరుగుతోంది. శస్త్రచికిత్స అవశేషాలు, రసాయన మిగులు, సూక్ష్మజీవ కల్చర్లు, వాడిన పరికరాలు వంటి పదార్థాలు సరిగా నిర్మూలించకపోతే గాలి, నీరు, నేలపై ప్రమాదకర ప్రభావాలు చూపుతాయి. అభివృద్ధి చెందిన దేశాలు ఆటోక్లేవ్, మైక్రోవేవ్ స్టెరిలైజేషన్, డిజిటల్ ట్రాకింగ్ వంటి పద్ధతులతో నియంత్రణ బలోపేతం చేస్తున్నప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశాలు మౌలిక వనరుల కొరత, శిక్షణ లోపం, నిబంధనల అమలు, నిర్లక్ష్యం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. వేగంగా పెరుగుతున్న ఆరోగ్య సేవల అవసరం ప్రపంచవ్యాప్తంగా సమర్థవంతమైన వ్యర్థ నిర్వహణ వ్యవస్థల ప్రాముఖ్యతను మరింత పెంచుతోంది.

### క్షీణిస్తున్న ఆరోగ్య భద్రత

సంక్రమణకారక జీవులు కలిగిన వ్యర్థాలు అనుకోని గాయాల ద్వారా హెపటైటిస్-, హెపటైటిస్- వంటి ప్రమాదకర వ్యాధులను మనుషుల్లో వ్యాప్తి చేస్తాయి. రసాయనాలు, ఔషధ అవశేషాలు నదులు, చెరువులు, భూగర్భ జలాలలో కలిస్తే దీర్ఘకాలంలో చేపలు, పక్షులు, పశువుల ఆరోగ్యం దెబ్బతింటుంది. హెవీ మెటల్స్ జీవుల శరీరాల్లో నిల్వయ్యే బయో-అక్యుములేషన్ ప్రభావం ఆహార గొలుసును కూడా అస్థిరం చేస్తుంది. పక్కదారి ద్వారా మనుషులకే తిరిగి విషపూరిత ప్రభావాలు చేరుతాయి. యాంటీబయాటిక్ అవశేషాలు సూక్ష్మజీవుల్లో ఔషధ నిరోధకతను పెంపొందించి, చికిత్సను కష్టతరం చేస్తాయి.

### అస్తవ్యస్తమవుతున్న జీవవైవిధ్యం

శుద్ధీకరణ లేకుండా విడుదలయ్యే వ్యర్థాలు జలవనరుల రసాయన నిర్మాణాన్ని మారుస్తాయి. భారీ లోహాలు నీటిలో కరుగుతూ చేపల నాడీ వ్యవస్థను దెబ్బతీస్తాయి. హార్మోన్ ప్రభావిత సమస్యల పెరుగుదలతో పాటు, ప్రజనన సామర్థ్యాలను కూడా తగ్గిస్తాయి. పాథోజెన్లు నీటి ద్వారా ప్రయాణించి పశువులు, పక్షులు, వన్యజీవులలో సంక్రమణలు కలిగిస్తాయి. మురికి డంపింగ్ ప్రదేశాల వద్ద సంచరించే జంతువులు కలుషిత పదార్థాలు తిని మరణిస్తాయి లేదా తీవ్రమైన అనారోగ్యం చెందుతున్నాయి. పర్యావరణ శృంఖలం లోని ఒక మెట్టుకు నష్టం కలిగితే మొత్తం ఎకోసిస్టం అస్థిరమవుతుంది. ఈ పరిణామాలు నీటి వనరుల సంరక్షణ, జీవవైవిధ్యం పరిరక్షణ అసమతుల్యతకు దారితీస్తాయి.

### నాన్-బర్న్ టెక్నాలజీల వైపు చూపు

అంతర్జాతీయంగా వంటి సంస్థలు సురక్షిత పారిశుధ్య ప్రమాణాలను సూచిస్తూ దేశాల సామర్థ్య వృద్ధికి సాంకేతిక సహాయాన్ని అందిస్తున్నాయి. అనేక దేశాలు బర్నింగ్ తగ్గించి నాన్-బర్న్ టెక్నాలజీల వైపు మళ్లి శాస్త్రీయ విధానాలను బలోపేతం చేస్తున్నాయి. భారతదేశం బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్, 2016 ద్వారా కలర్ కోడ్ సెగ్రిగేషన్, ఆన్‌లైన్ ట్రాకింగ్, లైసెన్స్ కలిగిన ట్రీట్మెంట్ ప్లాంట్‌లకు తప్పనిసరి బదిలీ వంటి నిబంధనలను అమలు చేస్తోంది. అయినప్పటికీ వేగవంతమైన నగరాల విస్తరణ, చిన్న క్లినిక్‌ల నియంత్రణ లోపం, శిక్షణ కొరత వంటి సవాళ్లు ఇంకా కొనసాగుతున్నాయి.

### వర్కర్లకు ఇన్సూరెన్స్, ప్రమాద పరిహారం

ఆటోక్లేవ్, మైక్రోవేవ్ స్టెరిలైజేషన్, కెమికల్ ఇనాక్టివేషన్, డిజిటల్ ట్రాకింగ్ వంటి ఆధునిక పద్ధతులు వ్యర్థాల ప్రమాద స్థాయిని తగ్గిస్తున్నాయి. సేఫ్టీ ఇంజనీర్డ్ శార్ప్ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, ఎక్స్‌పోజర్ తర్వాత చికిత్స ప్రోటోకాల్‌లు ఆరోగ్య కార్యకర్తల భద్రతను పెంచుతున్నాయి. అనేక దేశాలు వర్కర్లకు ఇన్సూరెన్స్, ప్రమాద పరిహారం పథకాలను అమలు చేస్తూ వృత్తి ప్రమాదాలను తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. భారతదేశం కూడా పర్యవేక్షణా వ్యవస్థను బలోపేతం చేసి, పబ్లిక్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపరచాలి. శాస్త్రీయ పద్ధతులు, నిబంధనల కఠిన అమలు, సమాజం భాగస్వామ్యం కలిసినప్పుడే ప్రపంచం, భారతదేశం బయోమెడికల్ వ్యర్థాల సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కోగలవు.

## మహిళా సర్పంచులారా - మీ రాజ్యం మీ చేతుల్లోనే...!



దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర ఎంతో ముఖ్యమైనది. అలాంటి గ్రామాల అభివృద్ధికి నాయకత్వం వహిస్తున్న మహిళా సర్పంచులు నేడు ఒక శక్తివంతమైన మార్పుకు ప్రతీకలుగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఇంటి నాలుగు గోడలకే పరిమితమైన మహిళ, నేడు గ్రామ పరిపాలనను సమర్థంగా నిర్వహిస్తూ తన సామర్థ్యాన్ని నిరూపిస్తోంది. మహిళా సర్పంచులు గ్రామ సమస్యలను లోతుగా అర్థం చేసుకునే సున్నితత్వం కలిగి ఉంటారు. తాగునీరు, పారిశుధ్యం, ఆరోగ్యం, విద్య, మహిళా-శిశు సంక్షేమం వంటి అంశాలపై వారు ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. అనేక మంది మహిళలు విద్యావంతులు, సామర్థ్యవంతులు అయినా... భర్తలు వారిని వంటింటికి పరిమితం చేసి, సంతకాలు మాత్రమే చేయిస్తున్నారు. సమావేశాల్లో భర్తలే మాట్లాడతారు, నిర్ణయాలు తీసుకుంటారు. పార్టీలు, ఎమ్మెల్యేలు, అధికారులు కూడా భర్తలతోనే డీల్ చేస్తున్నారు. ఇది రాజ్యాంగ సవరణ ఆశయాన్ని దెబ్బతీస్తోంది. స్వచ్ఛమైన గ్రామాలు, పచ్చని పరిసరాలు, పాఠశాలల అభివృద్ధి వంటి కార్యక్రమాలలో మహిళా సర్పంచుల పాత్ర ప్రశంసనీయం. మహిళా సర్పంచ్‌లారా... మీ రాజ్యం మీ చేతుల్లోనే ఉండాలి. ఇది మీ హక్కు, మీ బాధ్యత. ఈ అవకాశాన్ని వృథా చేయకండి. మీరు స్వతంత్రంగా నడిస్తేనే గ్రామాలు నిజంగా మారతాయి!

### భర్త చేతుల్లోనే అధికారం

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిపోయాయి. డిసెంబర్ 22న సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 12,728 సర్పంచ్ స్థానాల్లో సగం కంటే ఎక్కువ మహిళలు గెలిచారు. ఇది 73వ రాజ్యాంగ సవరణ (ఆర్టికల్ 243డి) ప్రకారం 33% రిజర్వేషన్లను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే 50%కి పెంచిన ఫలితం. తెలంగాణలో మహిళా సర్పంచ్లు 6,500కు పైగా ఉన్నారు, వార్డు సభ్యుల్లో కూడా సగం మహిళలే. ఇది జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు అధికారం అందించిన విప్లవాత్మక అడుగు. కానీ సమస్య ఇక్కడే మొదలవుతోంది అనేక చోట్ల మహిళా సర్పంచ్లు కేవలం 'పేరు మీద' మాత్రమే ఉంటున్నారు. వారి భర్తలు, కుటుంబ సభ్యులు అధికారం చేపట్టేస్తున్నారు. ఫలానా ఊరు సర్పంచ్ ఎవరు అంటే ఆమె పేరు కాకుండా భర్త పేరే చెబుతారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మండల పరిషత్ సమావేశాలు అంతా భర్తలే నడుపుతున్నారు.

### స్త్రీల అధికారం కోసమే ఈ సవరణ

ఈ 'ప్రాక్సీ' సమస్య నామినేషన్ నుంచే మొదలవుతుంది. అభ్యర్థి పేరు పక్కన భర్త పేరు, ఫోటోలు, వాట్సాప్ నెంబర్%-%అంతా ఆయనదే. ఫ్లెక్సీలు, ప్రచారం కూడా ఇద్దరిదే. మహిళా రిజర్వేషన్ అంటే భర్తకు అధికారం ఇచ్చే మార్గమా? ఇది రాజ్యాంగ సవరణ ఆశయాన్ని ఎగతాళి చేస్తున్న దుర్మార్గం. మహిళా రిజర్వేషన్ అంటే భర్తకు అధికారం ఇచ్చే టికెట్ కాదు. అది మహిళల అధికారం కోసం ఉన్నది. ప్రాక్సీ నిషేధం లేదు కాబట్టి నేరుగా జైలు లేదా ఫైన్ లేదు. మహిళా సర్పంచ్ స్వతంత్రంగా పనిచేయకపోతే లేదా డ్యూటీ చేయకపోతే, సెక్షన్ 37 (లాంటి సెక్షన్లు) ప్రకారం జిల్లా కలెక్టర్ లేదా రాష్ట్ర ఎన్నికల కమిషన్ డిస్ క్వాలిపై (పదవి తొలగింపు) చేయవచ్చు.


### పదవి ఒకరికి.. చక్రం తిప్పేది మరొకరా?

కొన్ని సందర్భాలలో మహిళా సర్పంచులు కేవలం పేరుకే పరిమితమై, పురుషుల చేతుల్లో అధికారాలు ఉండటం మనం చూస్తున్నాం. ఇది మారాలి. మహిళా సర్పంచులు తమ హక్కులు, బాధ్యతలను పూర్తిగా తెలుసుకుని ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని, వాటిని గ్రామ ప్రజలకు సమర్థంగా అందించాలి. గ్రామాల్లో మహిళలు సర్పంచ్లుగా ఎన్నికైనా.. అధికారాలు మాత్రం వారి భర్తలే అనుభవిస్తూ ఉంటారు. ఏదో రిజర్వేషన్ల ప్రకారం.. మహిళలను సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయించి.. గెలిచిన తర్వాత వారి భర్తలు.. పెత్తనం చెలాయిస్తూ ఉంటారు. ఇక కొందరు తమ కుమార్తెలను, తల్లులను సర్పంచ్లుగా గెలిపించినా.. పదవులు మాత్రం వారే అనుభవిస్తూ ఉంటారు. ఇది చట్ట ప్రకారం తప్పే అయినా.. అందుకు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉన్నా.. ఎక్కడా అలాంటి దాఖలాలు కనిపించవు. గ్రామాల్లో మహిళలు సర్పంచ్లుగా ఉంటే వారు కేవలం సంతకాలు, సభలకు హాజరు కావడమే తప్పితే.. చక్రం తిప్పేది మొత్తం వాళ్ల భర్తలే అయి ఉంటారు.

### గ్రామాన్ని నడపాల్సింది మీరే..

అనేక మహిళలు విద్యావంతులు, సామర్థ్యవంతులు అయినా... భర్తలు వారిని వంటింటికి పరిమితం చేసి, సంతకాలు మాత్రమే చేయిస్తున్నారు. సమావేశాల్లో భర్తలే మాట్లాడతారు, నిర్ణయాలు తీసుకుంటారు. పార్టీలు, ఎమ్మెల్యేలు, అధికారులు కూడా భర్తలతోనే డీల్ చేస్తున్నారు. ఇది రాజ్యాంగ సవరణ ఆశయాన్ని దెబ్బతీస్తోంది. మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోకపోతే ఈ రిజర్వేషన్కు అర్థం లేదు. నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచ్లు ఇప్పుడే మార్పు తీసుకురాగలరు. పంచాయతీ రాజ్ చట్టం, నిధులు, విధులు బాగా అధ్యయనం చేయండి. సలహాలు తీసుకోవచ్చు, చర్చించవచ్చు కానీ నిర్ణయాలు మీరే తీసుకోండి. అధికారులకు, పార్టీలకు మీరే నేరుగా ఫోన్ చేయండి, మాట్లాడండి. గ్రామాన్ని మీరే నడపండి. పురుషుల కంటే మీరు శక్తివంతంగా చేయగలరు. భర్తలు, కుటుంబ సభ్యులు సలహా ఇవ్వవచ్చు కానీ అధికారం మీ చేతుల్లోనే ఉండాలి. మహిళా సర్పంచ్‌లారా... మీ రాజ్యం మీ చేతుల్లోనే ఉండాలి. ఇది మీ హక్కు, మీ బాధ్యత. ఈ అవకాశాన్ని వృథా చేయకండి. మీరు స్వతంత్రంగా నడిస్తేనే గ్రామాలు నిజంగా మారతాయి!

## రామాలయం నుంచి శ్రీ స్వామి వారి దివ్య ప్రచార రథం వైభవంగా ప్రారంభం...





నాగర్‌కర్నూల్. **ఆకాంక్ష డిసెంబర్ 26 :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరిసింది. పట్టణంలోని రామాలయం నుంచి శ్రీ స్వామి వారి దివ్య ప్రచార రథం ఘనంగా బయలుదేరింది. ఈ కార్యక్రమానికి పట్టణం నలుమూలల నుంచే కాకుండా సమీప గ్రామాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. హరహర నామస్మరణలతో, శంఖనాదాలు, మంగళ వాయిద్యాల మధ్య రథయాత్ర ఉత్సాహంగా సాగింది. భక్తులు పుష్పవర్షాలతో రథానికి ఘన స్వాగతం పలకగా, ఆలయ పరిసరాలు భక్తి భావంతో మార్మోగాయి. ఈ సందర్భంగా దివ్య ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో సద్భావనలు పెరగాలన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. శ్రీ స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ పాల్గొని భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ప్రచార రథం క్రమబద్ధంగా, సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో రథయాత్ర ప్రశాంతంగా కొనసాగింది. ఆలయ ధర్మకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, సమన్వయ కర్తలు కార్యక్రమ నిర్వహణలో పూర్తి సహకారం అందించారు. దివ్య ప్రచార రథం ద్వారా శ్రీ స్వామి వారి మహిమ, సందేశం ప్రతి భక్తుని హృదయాన్ని తాకిందని నిర్వాహకులు వెల్లడించారు. నాగర్‌కర్నూల్ పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో ఉజ్వలంగా మారి, భక్తి పరవశంతో నిండిపోయింది.

## ఏడుపాయలలో గుర్తు తెలియని వ్యక్తి మృతి...



మెదక్, **ఆకాంక్ష డిసెంబర్ 26 :** మెదక్ జిల్లా కొల్చారం మండలం ఏడుపాయలలోని అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం సన్నిధానంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. దేవస్థానం పరిసర ప్రాంతంలో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వ్యక్తి అకస్మాత్తుగా అపస్మారక స్థితిలో పడిపోవడంతో స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు సుమారు 50 సంవత్సరాల వయస్సు ఉంటాడని స్థానికులు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. ఈఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతుడి వివరాలు గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడి బంధువులు లేదా పరిచయస్తులు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని అధికారులు కోరుతున్నారు.

## లద్నాపూర్ సర్పంచ్‌కు ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం....



రామగిరి,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వనం రాంచందర్ రావును ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఐఎన్‌టీయూసీ అర్జీ త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఓసీపీ 2 పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో సర్పంచ్‌గా ఎన్నికైన వనం రాంచందర్ రావు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ సమస్యల పరిష్కారం, కార్మికుల సంక్షేమం, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఐఎన్‌టీయూసీ సంస్థ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి మద్దతు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## లాంగ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి...

### డైరెక్టర్ ఆపరేషన్స్...



రామగిరి,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్య నారాయణ అన్నారు. వారు శుక్రవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించి, భద్రత పై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. తదుపరి వారు గనిలోనికి వెళ్లి పాత లాంగ్ వాల్ పనులను నూతన ప్యానల్ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. వారితో పాటు కార్పోరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.సాయిబాబా రామగుండం రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్ ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య ఎస్వోటు జి.ఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, సర్వే అధికారి హన్మండ్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై క్రమశిక్షణా చర్యలు కోరుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు రిమైండర్...

- ఏడు నెలలైనా స్పందన లేదు, బార్ కౌన్సిల్ వైఖరిపై ఫిర్యాదుదారుడు మల్లా రెడ్డి ఆవేదన...
- క్రిమినల్ కేసులున్న న్యాయవాదిపై ఫిర్యాదు... క్రమశిక్షణా విచారణ చేపట్టాలని డిమాండ్
- రాష్ట్ర బార్ కౌన్సిల్ స్పందించాలంటూ మల్లా రెడ్డి విజ్ఞప్తి...

మంథని,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** మంథని నియోజకవర్గానికి చెందిన మండల మల్లా రెడ్డి, న్యాయవాది ఇనుముల సత్యనారాయణ (నమోదు నెం. /621/2024)పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు మరోసారి రిమైండర్ సమర్పించారు. గత ఏడాది మే 22న వృత్తిపరమైన దుష్ప్రవర్తన, చట్టపరమైన ప్రక్రియ దుర్వినియోగం ఆరోపణలతో ఫిర్యాదు చేసినప్పటికీ ఏడు నెలలకు పైగా గడిచినా ఎలాంటి స్పందన లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని ఆయన తెలిపారు. మండల మల్లా రెడ్డి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో, న్యాయవాది ఇనుముల సత్యనారాయణపై మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు క్రిమినల్ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైం నెం. 185/2024, 191/2024, 194/2024 కేసులు, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైం నెం. 111/2024 నమోదు కాగా, సిసి నెం. 49/2013 కేసులో ఛార్జిషీట్ కూడా దాఖలైనట్లు వివరించారు. ఈ కేసులన్నింటిని దృష్టిలో పెట్టుకుని న్యాయవాదిగా నమోదు పొందే సమయంలో తనపై ఉన్న నేరపూరిత పూర్వాపరాలను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని ఆరోపించారు. ఈ విధంగా వ్యవహరించడం ద్వారా న్యాయవాదుల చట్టం 1961లోని సెక్షన్ 24%ూ%తో పాటు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. అంతేకాకుండా వ్యక్తులను బెదిరించేందుకు, వేధింపులకు గురిచేయడానికి పనికిమాలిన రిట్ పిటిషన్లు, పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్లు దాఖలు చేస్తూ చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేశారని మండల మల్లా రెడ్డి ఆరోపించారు. ఇందుకు ఉదాహరణగా నెం. 40624/2014, నెం. 245/2018 వంటి పిటిషన్లను ప్రస్తావించారు. న్యాయవ్యవస్థను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం న్యాయవృత్తి గౌరవానికి భంగం కలిగించే చర్యగా ఆయన పేర్కొన్నారు. ఈ అంశాలకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలు, ఛార్జిషీట్‌లు, ఇతర ఆధారపత్రాలను కూడా ఫిర్యాదు సమయంలోనే తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు సమర్పించినట్లు ఆయన తెలిపారు. అయినప్పటికీ ఫిర్యాదు స్వీకరణకు సంబంధించిన రసీదు గానీ, విచారణ పురోగతిపై సమాచారం గానీ ఇప్పటివరకు అందక పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఏడు నెలలు గడిచినా కనీస స్పందన లేకపోవడం న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉందని మండల మల్లా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోపణల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని తక్షణమే క్రమశిక్షణా కమిటీ విచారణ ప్రారంభించి, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవృత్తి అనేది నైతిక విలువలు, గౌరవం, బాధ్యతలపై ఆధారపడి ఉంటుందని అలాంటి వృత్తిలో ఉన్న వ్యక్తిపై ఈ స్థాయి ఆరోపణలు ఉన్నప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారం కేవలం ఒక వ్యక్తికి సంబంధించినది కాదని, మొత్తం న్యాయవృత్తి విశ్వసనీయతకు సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వెంటనే స్పందించి, ఫిర్యాదుపై విచారణ చేపట్టి నిజానిజాలను వెలికితీసి తగిన చర్యలు తీసుకోవాలని మండల మల్లా రెడ్డి కోరారు. ప్రజలు, న్యాయవృత్తిపై విశ్వాసం ఉంచిన పక్షంలోనే ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందని, అందుకు బార్ కౌన్సిల్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కామ్రేడ్ కేవల్ కిషన్ వర్ధంతి...

ప్రజల కోసం ప్రాణం అర్పించిన వేగుచుక్కకు నివాళులు...

మిత్రుడు పి.లక్ష్మయ్యను మరవడం అన్యాయం...

మెదక్, **ఆకాంక్ష డిసెంబర్ 26 :** కామ్రేడ్ కేవల్ కిషన్ 65వ వర్ధంతి సందర్భంగా గురువారం మెదక్ జిల్లా పాపన్నపేట ఘన నివాళుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎర్ర చాకలి పాపయ్య మాట్లాడుతూ, ప్రజల కోసం ప్రాణం విడిచిన యోధుడు కామ్రేడ్ కేవల్ కిషన్ అని కొనియాడారు. భూస్వామ్య దోపిడీకి, అణచివేతకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు నాయకుడు కేవల్ కిషన్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. 1960 డిసెంబర్ 26న చేగుంట మండలం పొలం పల్లి వద్ద భూస్వామ్య గుండాలు పథకం ప్రకారం దారుణంగా హత్య చేసిన సంఘటనను ఆయన గుర్తు చేశారు. ప్రజల కోసం నిలబడ్డ కేవల్ కిషన్ ఎదుగుతున్న ఉద్యమాన్ని చూసి భూస్వాములు, పెత్తందార్లు భయాందోళనకు గురై ఆయనను భౌతికంగా హతమార్చారని పేర్కొన్నారు. ఈ హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి ఆనాటి పాలకులు నిజాన్ని దాచారని విమర్శించారు. కామ్రేడ్ కేవల్ కిషన్ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా మెతుకు లేని మెదక్ జిల్లాలో పోరాట బీజాలు నాటారని, మాట్లాడలేని, పేరు లేని పేద కూలీలు, దళితులు, పీడిత ప్రజలను సంఘటితం చేసి వారి నిత్యజీవిత సమస్యలపై చైతన్యం రగిలించారని తెలిపారు. కుల ఆధారిత సంఘాలు కాకుండా, ప్రజల ఐక్యతతో సంఘాలను ఏర్పాటు చేసి భూ పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు. వెట్టిచాకిరి, అంటరానితనం, అధిక వడ్డీలు, దోపిడీ, హింసకు వ్యతిరేకంగా ఉద్యమాలను నిర్మించి మెదక్ జిల్లా పీడిత ప్రజలకు వెలుగుదారి చూపిన నాయకుడు కేవల్ కిషన్ అని స్పష్టం చేశారు. ఆయన నాయకత్వంలో పది వేల ఎకరాలకు పైగా భూములు భూస్వాముల నుంచి పేదలు స్వాధీనం చేసుకున్నారని, కరువు కాటకాల సమయంలో ప్రభుత్వ సాయం కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మెదక్ శాసనసభ ఎన్నికల్లో రెండుసార్లు ఓడిపోయినా, చివరి శ్వాస వరకు ప్రజల కోసమే రాత్రింబవళ్లు పనిచేశారని అన్నారు. కేవల్ కిషన్ మరణించిన రోజు మెదక్ పట్టణం నుంచి పల్లెల వరకు పొయ్యి వెలగలేదని, ఎవరూ అన్నపానీయాలు తీసుకోలేదని, ప్రజలంతా ఉపవాసంతో కన్నీటి సముద్రంగా మారారని తెలిపారు. పుట్టిన పిల్లలకు కిషన్, కిషన్ అమ్మ అని నామకరణం చేయడం ద్వారా ప్రజలు ఆయనను దేవుడితో సమానంగా భావించారని చెప్పారు. దేవుడి పటానికి పక్కన కేవల్ కిషన్ ఫోటో పెట్టి పూజించే విశాల హృదయం మెదక్ ప్రజలదని



పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేవల్ కిషన్ మిత్రుడు, ఆయన కుడిభుజంలా వెంటనే ఉండి మోటార్ సైకిల్ నడిపించిన కామ్రేడ్ పి.లక్ష్మయ్యను మరచిపోవడం అన్యాయమని ఎర్ర చాకలి పాపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కేవల్ కిషన్ కోసం ప్రాణం విడిచిన లక్ష్మయ్య కూడా అమరుడేనని, అనేక దశాబ్దాలుగా ఇద్దరి వర్ధంతులు కలిపి నిర్వహించారని గుర్తు చేశారు. అయితే ఇటీవలి కాలంలో లక్ష్మయ్యను విస్మరించడం సమంజసం కాదని ప్రశ్నించారు. కేవల్ కిషన్ వర్ధంతిని ముదిరాజ్ మహాసభ పేరుతో నిర్వహించడం, ఆ వేదికను ఆక్రమించుకోవడం ప్రజల కోసం ప్రాణమిచ్చిన యోధుడిని అవమానించడమేనని విమర్శించారు. దళితులు, పీడితుల కోసం అహర్నిశలు పోరాడిన నాయకుడి వర్ధంతి సభను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం తగదని అన్నారు. కేవల్ కిషన్, పి.లక్ష్మయ్య ఇద్దరూ అమరులని, వారి వర్ధంతులను కలిపి నిర్వహించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కామ్రేడ్ కేవల్ కిషన్, పి.లక్ష్మయ్యలకు ఘన నివాళులు అర్పించారు. ప్రజల కోసం ప్రాణం అర్పించిన ఈ అమరుల స్ఫూర్తి తరతరాలకు ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న జీఎం దంపతులకు ఘనంగా ఆత్మీయ సన్మానం...



రామగిరి,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** రామగుండం%-%3 ఏరియాకు చెందిన ఓసిపి%-%2 ఉపరితల గని ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు దంపతులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని దంపతులకు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఉద్యోగ విరమణ అనంతరం నరేంద్ర సుధాకర రావు, అలివేణి సుధాకర రావు దంపతులు ఆయురారోగ్యాలతో శేష జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా జీఎం నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ ఓసిపి%-%2 ఉపరితల గని విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ పనుల్లో తనకు సహకరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అందరూ కలిసి కట్టుగా పనిచేస్తూ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, సంస్థకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం. రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఇంచార్జ్ మేనేజర్ సంపత్, పిట్ సెక్రటరీలు సురేష్, రామిల్ల మనోహర్, లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...

సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్...



రామగిరి,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** కల్వచర్ల గ్రామానికి చెందిన మొగిలి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు తమ సహకారంతో బాధిత కుటుంబానికి రూ.6,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ సమాజంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కో-ఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్, సభ్యులు అసం తిరుపతి, గొట్టిముక్కల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పట్టణంలో వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం...

యాదాద్రి ప్రధాన అర్చకుల చేత నిర్వహణ....

ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి

నాగర్ కర్నూల్, **ఆకాంక్ష డిసెంబర్ 26 :** నాగర్ కర్నూల్ పట్టణంలోని రామ్‌నగర్ కాలనీలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శనివారం ఉదయం 10 గంటలకు శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాన్ని గౌరవ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ పెద్దలు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. యాదాద్రి ఆలయ ప్రధాన అర్చకులు స్వయంగా హాజరై స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యాదాద్రి ఆలయం తరువాత తెలంగాణలోనే ఇంతటి ఘనంగా, సంప్రదాయబద్ధంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించబడటం ఇదే మొదటిసారి కావడం విశేషంగా భావిస్తున్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గారు సతీసమేతంగా హాజరై స్వామి వారిని దర్శించుకోనున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే కోరారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరగనున్నట్లు తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో ఎర్రజెండా కవాతు....

### పట్టణ వీధుల్లో భారీ ర్యాలీ...

నాగర్‌కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** సిపిఐ పార్టీ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో సిపిఐ ఆధ్వర్యంలో ఎర్రజెండా శతాబ్ది కవాతు ఘనంగా నిర్వహించారు. 100 మీటర్ల పొడవైన ఎర్రజెండాతో పాటు 100 జెండాలను కార్యకర్తలు చేతబట్టి పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ భారీ ర్యాలీ ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది. కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం శతాబ్దకాలంగా సిపిఐ సాగించిన పోరాటాలకు ప్రతీకగా ఈ కార్యక్రమం నిలిచింది. ఈర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ పాల్గొని ప్రసంగించారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్ జి, ఛాయాదేవి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఛాయాదేవి పాల్గొన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కే. కేశవులు గౌడ్ హాజరయ్యారు. సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్.ఎండి. ఫయాజ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి, పెబ్బేటి విజయుడు, ఆర్. ఇందిరమ్మ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. జిల్లా సీనియర్ నాయకులు జి. హుస్సేనయ్య, ఆర్. రామచంద్రయ్య, జిల్లా సమితి సభ్యులు మారేడు శివశంకర్, పి. కృష్ణాజీ, మర్యాద వెంకటయ్య, సూర్య శంకర్ గౌడ్, బండి లక్ష్మీపతి, వేనేపల్లి రవీందర్ పాల్గొన్నారు. సిపిఐ జిల్లా అధ్యక్షురాలు కందూరి వెంకటమ్మ, తుమ్మల శివుడు, బోల్లెద్దుల శ్రీనివాసులు, బిజ్జా శ్రీనివాసులు, డాక్టర్ శ్రీనివాసులు, పేర్మల గోపాల్, పులిజాల పరశురాములు, దేశమునీ ఆంజనేయులు, గోరేటి నరేష్, బలముల ప్రేమ్ కుమార్ పాల్గొని సంఘీభావం తెలిపారు. నాగర్‌కర్నూల్ సిటీ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపీచారి, టౌన్ సహకార దర్శి కొత్త రామస్వామి, వాడాల బాల పిరు, గొర్ల సత్యం, బతుల శివశంకర్, భూపతి కుర్మయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శతాబ్ద కాలంగా ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, కార్మిక హక్కుల కోసం సిపిఐ సాగిస్తున్న ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఆలయ అర్చకుని పై దాడి చేసిన నిందుతున్ని వెంటనే అరెస్ట్ చెయ్యాలి...



నాగర్ కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** నాగర్ కర్నూల్ జిల్లా పాలెం అభయ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు ఖానాపురం సురేష్ శర్మ పై అకారణంగా దాడి చేసిన వెంకటేశ్వర రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు వక్కలంక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆలయ స్థలదాత కుటుంబ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డిచే దాడికి గురైన సురేష్ శర్మను శుక్రవారం పరామర్శించడానికి పాలెం గ్రామానికి విచ్చేసిన సమాఖ్య ప్రతినిధులు బోర్పట్ల విరాట్ స్వరూపాచార్యులు, రాయప్రోలు సుబ్రహ్మణ్యం ఒక ప్రకటన చేస్తూ గురువారం జరిగిన హేయమైన సంఘటనకు వెంటనే స్పందించి విచారణ చేపట్టి కేసు నమోదు చేసిన నాగర్ కర్నూల్ %ఋూ% శ్రీనివాస్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియచేసారు. సురేష శర్మపై దాడి చేసిన నిందితున్ని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర స్థాయిలో నిరసన చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ కార్యదర్శి దుర్గి శ్రీకాంత్, వావిలాల రాజశేఖరశర్మ, అరవిందు శర్మ, మురళీధర్ రావు, రాజశేఖర్ శర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శానగొండ గ్రామ సర్పంచ్‌గా 26 ఏళ్ల వయస్సులో

# జీల రాజు యాదవ్ విజయం....



ఓదెల,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని శానగొండ గ్రామంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో యువ నాయకుడు జీల రాజు యాదవ్ సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. కేవలం 26 సంవత్సరాల అతి పిన్న వయస్సులోనే సర్పంచ్‌గా ఎన్నికై, గ్రామ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికారు. జీల రాజు యాదవ్ విజయం సాధించిన సందర్భంగా బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని, గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జీల రాజు యాదవ్ నాయకత్వంలో శానగొండ గ్రామం అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల విశ్వాసంతో సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన జీల రాజు యాదవ్ మాట్లాడుతూ, గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో శానగొండను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డం అజయ్, బినవేణి పర్శరాములు, మద్దూరి కుమారస్వామి, గట్టు వినయ్, పూసల సుమన్, చెరుకు సాగర్ తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# దుఃఖంలోనూ మానవత్వం..!

నేత్రదానంతో ఇద్దరికి చూపు

స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం

అభినందించిన సదాశయ ఫౌండేషన్, తెలంగాణ మహిళా మిత్ర





గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన దాసరి మల్లమ్మ(62) అనారోగ్యంతో శుక్రవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.కుటుంబానికి ఆధారమైన ఆమె మృతితో విషాదంలో కుటుంబం మునిగినప్పటికీ, మానవత్వాన్ని చాటుతూ ఆమె నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు వెలుగులు పంచారు. తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ సూచన మేరకు.. మృతురాలి బంధువులు కత్తెరమల్ల రమేష్, గోసిక శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు.దీంతో మల్లమ్మ భర్త రాంచందర్, కొడుకు%-%కోడలు పద్మారావు%-%కావ్య, కూతుళ్లు%-%అల్లుళ్లు సువర్ణ%-%గోపాల్, మాధవి%-%రాజు, సుష్మా%-%కుమార్ ఆమె కార్నియాలను దానం చేయడానికి అంగీకరించారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మల్లమ్మ కార్నియాలను శుక్రవారం సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు.దుఃఖ సమయంలోనూ ఉదాత్త మనసుతో నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్,కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి,నూక రమేష్,మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, కే.ఎస్. వాసు, భీష్మాచారి,వెద్దీ అనంతరాములు, కవిత, తాడబోయిన రామన్న, శశికళ, తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ,మాజీ కార్పొరేటర్లు కత్తెరమల్ల రమేష్,సుజాత,గోసిక శ్రీనివాస్,మెడల్ స్కూల్ టీచ్చర్ అరుణ,తదితరులు అభినందించారు.

# పెద్దపల్లి జిల్లా ఓదెలలో రోడ్డు ప్రమాదం...

## మహిళ మృతి, కేసు నమోదు...



ఓదెల, **ఆకాంక్ష డిసెంబర్ 26 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం చిన్నరాతిపల్లి గ్రామానికి చెందిన ఒద్ది పోచయ్య (55) తన భార్య లక్ష్మి (52)తో కలిసి డిసెంబర్ 25న బైకుపై కరీంనగర్‌కు వెళు_తున్నారు. ఉదయం 11 గంటల 45 నిమిషాల సమయంలో కొలనూరు గ్రామంలోని ఆధార్ నమోదు కేంద్రం వద్దకు చేరుకోగానే ప్రమాదం చోటు చేసుకుంది.ఫిర్యాదిదారి ముందు వెళ్తున్న ఉషన్నపల్లె గ్రామానికి చెందిన గోలుబం శ్రీనివాసు ఎలాంటి ఇండికేటర్లు, సిగ్నల్స్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా తన బైకును కుడివైపుకు మలుపు తిప్పడంతో వెనుక నుంచి వస్తున్న పోచయ్య బైక్‌ను అదుపులో పెట్టలేక భార్యతో కలిసి రోడ్డుపై పడిపోయారు.ఈ ప్రమాదంలో లక్ష్మికి తలపై తీవ్ర గాయాలు కాగా, వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి సుల్తానాబాద్‌కు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కిషన్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహన దారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## సిద్దిపేట జిల్లాకొమరవెల్లి మండలం ఐనాపూర్‌లో

# విషం తాగి దండు బబుల్ ఆత్మహత్య






కొమురవెల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 26 :** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామంలో విషం తీసుకుని దండు బబుల్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున వార్డు సభ్యుడిగా గెలు పొందిన దండు బబుల్ ఈ విధంగా మృతి చెందడం గ్రామంలో కలకలం రేపింది. గ్రామస్తుల సమాచారం మేరకు ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యకు కారణమని ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనకు నిరసనగా మృతుడి ప్రియురాలి ఇంటి ముందే పార్థివ దేహాన్ని ఉంచి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు.పార్థివ దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఆత్మహత్యకు గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనతో ఐనాపూర్ గ్రామంలో తీవ్ర ఉద్వేగ వాతావరణం నెలకొంది. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన యువకుడి మృతి రాజకీయంగా, సామాజికంగా చర్చనీయాంశంగా మారింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు బిటి రోడ్లకు శంకుస్థాపన...

గద్దెలకు వెళ్లే రహదారులు ఇక అభివృద్ధి బాట...

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు...



పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామంలో హనుమాన్ విగ్రహం నుంచి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డుకు గౌరవ పెద్దపల్లి శాసనస భ్యులు చింతకుంట విజయరమణ రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 99 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది.శంకుస్థాపన కార్యక్రమానికి ముందుగా తుర్కలమద్దికుంట గ్రామ నాయకులు ఎమ్మెల్యే విజయరమణ రావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి రోడ్డు పనులకు అధికారికంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..తుర్కలమద్దికుంట హనుమాన్ విగ్రహం నుంచి సమ్మక్క%-%సారలమ్మ దేవాలయాల వరకు నాణ్యత ప్రమాణాలతో బిటి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. 99 లక్షల రూపాయల వ్యయంతో రెండు గ్రామాల్లో నూతన బిటి రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని, అందులో భాగంగానే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు అభివృద్ధి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. టెలెండు ప్రాంతమైన కాల్వ శ్రీరాంపూర్ వరకు కూడా కాలువ నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు సాగునీటిలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని తెలిపారు. పంట కోత అనంతరం కొయ్య కాలును కాల్చవద్దని రైతులకు సూచించారు. అలా చేయడం వల్ల భూమిలోని సారవంతం నశిస్తుందని హెచ్చరించారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు, శాస్త్రవేత్తలతో కలిసి పంటల మార్పిడి విధానాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత భూముల విలువ గణనీయంగా పెరుగుతుందని అన్నారు. సమ్మక్క సారలమ్మ రోడ్డు నిర్మాణానికి ఇరుప్రక్కల ఉన్న రైతులు సహకరించాలని కోరారు. ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి 33 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థినులకు వెలుగు మార్గదర్శి ప్రిన్సిపాల్ బీ.భాగ్యం...



ఆసిఫాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 26 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ) మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల, కాగజ్ నగర్ ప్రిన్సిపాల్ బీ.భాగ్యం నాయకత్వం ప్రతి విద్యార్థినికి వెలుగు, ధైర్యం, ఆశ, ప్రేరణ నింపుతూ, విద్యార్థినిలు భవిష్యత్తులో విజయవంతమైన, సమాజానికి ఉపయోగపడే నాయకురాలిగా తీర్చిదిద్దుతోంది. ఈ పాఠశాల కేవలం విద్యా కేంద్రం మాత్రమే కాక, ప్రతి విద్యార్థిని జీవితంలో మార్గదర్శక కేంద్రంగా నిలిచింది.

### విద్యార్థినిల ప్రతిభను వెలికితీసే ప్రత్యేక దృష్టి

బీ.భాగ్యం విద్యా విధానం ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి, దాన్ని వెలికితీసి, ఆత్మవిశ్వాసంతో ప్రేరేపించడం లక్ష్యంగా ఉంది. వారు సైన్స్, ఆర్ట్స్, సాంకేతిక విజ్ఞానం, సృజనాత్మక కార్యక్రమాలను విద్యార్థినిల కోసం రూపొందించి, కేవలం పుస్తకాల పరిధికి మాత్రమే కాక, జీవన నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు నేర్పుతున్నారు. విద్యార్థినిలు ప్రతి చిన్న విజయాన్ని సాధించినప్పుడు, ప్రశంసించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, భవిష్యత్తుకు ఆశ నింపడం బీ.భాగ్యం ప్రత్యేకత. ఇది విద్యార్థినిల నూతన లక్ష్యాలు, నూతన ఆశలను నింపి, వారు స్వయంగా విజయాన్ని సాధించడానికి ప్రేరణగా మారుతుంది.

### సురక్షిత, సృజనాత్మక వాతావరణం

పాఠశాల పరిసరాలు సౌకర్యవంతమైన వసతులు విద్యార్థులకు భయంకరత లేని, సృజనాత్మక, ఉత్సాహభరిత వాతావరణంలో అభ్యసించడానికి సహాయపడుతున్నాయి. ఇక్కడ ప్రతి విద్యార్థినీ తన ఆలోచనలను వ్యక్తపరచి, నూతన ఆవిష్కరణలను చేయగలుగుతారు. ప్రతి కార్యక్రమం, వర్క్‌షాప్, ప్రాక్టికల్ కూడా విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయడం లక్ష్యంగా ఉంటుంది.

### నాయకత్వంలో గొప్పతనం

ప్రిన్సిపాల్ బీ.భాగ్యం నాయకత్వం విద్యార్థినిలలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, విజయానికి సంకల్పం నింపుతోంది. వారు కేవలం గురు మాత్రమే కాక, ప్రతి విద్యార్థినిల జీవితంలో మార్గదర్శక, స్ఫూర్తిదాయక శక్తిగా నిలిచారు. ఇక్కడ చదివిన విద్యార్థినిలు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడానికి, లక్ష్యాలను సాధించడానికి సిద్ధమవుతారు.

### సామాజిక చైతన్యం సమానత్వం, మహిళ సాధికారత

బీ.భాగ్యం కృషి కేవలం పాఠశాల పరిధికి పరిమితం కాకుండా, సామాజిక సమానత్వం, మహిళ సాధికారత, సామాజిక బాధ్యతలపై విద్యార్థినిలలో చైతన్యాన్ని పెంపొందిస్తోంది. ఇక్కడ విద్యార్థినిలు ప్రేరణ పొందిన విధంగా, భవిష్యత్తులో సమాజానికి, దేశానికి ఉపయోగపడే నాయకురాలిగా ఎదుగుతున్నారు. బీ.భాగ్యం గొప్పతనం, పట్టుదల, దృఢ సంకల్పం ప్రతి విద్యార్థినీకి ఒక ప్రేరణ, ఆదర్శం గా నిలుస్తుంది.

### విద్యార్థినీల కోసం ప్రత్యేక శిక్షణా పద్ధతులు

ప్రిన్సిపాల్ బీ.భాగ్యం ప్రతి చర్యలో విద్యార్థినిల కోసం ప్రత్యేక అవకాశాలు, శిక్షణ, వ్యక్తిత్వాభివృద్ధి, సృజనాత్మకత పై దృష్టి ఉంటుంది. ప్రతి విద్యార్థిని చిన్న విజయం సాధించినప్పుడు, అది పాఠశాల కుటుంబంలో స్ఫూర్తిగా మారుతుంది. ఇక్కడ ప్రతి విద్యార్థిని తన ప్రతిభను వెలికితీసి, భవిష్యత్తులో స్వతంత్ర, ధైర్యవంతమైన, సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా మారగలుగుతుంది.

### ప్రేరణాత్మక కార్యక్రమాలు

ప్రిన్సిపాల్ బీ.భాగ్యం నేతృత్వంలో, పాఠశాలలో పలు ప్రేరణాత్మక కార్యకలాపాలు, వర్క్‌షాప్‌లు, స్పోర్ట్స్, ఆర్ట్స్, సైన్స్ ప్రాజెక్టులు నిర్వహించబడతాయి. ఇవి విద్యార్థినిలను కేవలం పాఠశాల పరిధిలోనే కాక, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి సిద్ధం చేస్తాయి. ప్రతి విద్యార్థిని ఇక్కడ అభ్యసించిన ప్రతి అంశం, అనుభవం, ప్రతి ప్రాజెక్ట్, ఆమెకు నూతన దిశ, నూతన లక్ష్యం సృష్టిస్తుంది.

### విద్యార్థినిల ప్రేరణ మరియు మార్గదర్శనం

ప్రిన్సిపాల్ బీ.భాగ్యం దృష్టి విద్యార్థినిలలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం. వారు విద్యార్థినిలను కేవలం పాఠశాల పరిధిలోనే కాక, సమాజంలో కీలక పాత్రలు పోషించే వ్యక్తులుగా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడ ప్రతి విద్యార్థిని సృజనాత్మకంగా, ధైర్యంగా, లక్ష్య సాధనలో ముందంజలో ఉంటుంది.

### వెలుగు, ఆశ, ప్రేరణ

ప్రిన్సిపాల్ బీ.భాగ్యం నాయకత్వం, కృషి, ధైర్యం విద్యార్థినిల జీవితంలో వెలుగు, ఆశ, మార్గదర్శకత్వం గా నిలుస్తుంది. వారు సృష్టించిన వాతావరణం ప్రతి విద్యార్థినికి ధైర్యం, ఆత్మవిశ్వాసం, విజయం సాధించడానికి ప్రేరణ అందిస్తుంది. ప్రతి విద్యార్థిని ఇక్కడ చదివిన పాఠాలు, అనుభవాలు, ప్రాజెక్ట్ భవిష్యత్తులో ఒక నూతన శక్తి, మార్గదర్శక, స్ఫూర్తిగా మారుతాయి.

### సంస్కారం, విలువలు, బాధ్యత

బీ.భాగ్యం నాయకత్వంలో విద్యార్థినిలు కేవలం విద్య నేర్చుకోకుండా సంస్కారం, విలువలు, సామాజిక బాధ్యతలు నేర్చుకుంటారు. ప్రతి విద్యార్థిని సమాజంలో ఒక సానుకూల మార్పు తీసుకురావడానికి సిద్ధంగా ఉంటారు. ఇక్కడ చదివిన విద్యార్థిని విజయం, సమానత్వం, నిజాయితీ, ధైర్యం వంటి విలువలను తన జీవితంలో అనుసరిస్తారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల కాగజ్ నగర్ లో ప్రిన్సిపాల్ బీ.భాగ్యం గొప్పతనం, కృషి, పట్టుదల, దృఢ సంకల్పం ప్రతి విద్యార్థినికి వెలుగు, ఆశ, ప్రేరణ, ధైర్యం నింపుతూ, విద్యార్థినీలను భవిష్యత్తులో విజయవంతమైన, సమాజానికి ఉపయోగపడే నాయకురాలిగా తీర్చిదిద్దుతుంది. ప్రతీ విద్యార్థిని తన జీవితంలో కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవడం, లక్ష్యాలను సాధించడం కోసం ప్రేరణ పొందుతుంది. బీ.భాగ్యం నాయకత్వం ఎల్లప్పుడూ విద్యారంగంలో వెలుగు, స్ఫూర్తి, మార్పు, గొప్పతనం ప్రతీకగా నిలుస్తుంది.

## సిద్దిపేట జిల్లాకొమరవెల్లి మండలం ఐనాపూర్‌లో

## విషం తాగి దండు భానుచందర్ ఆత్మహత్య...

కొమురవెల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 26 :** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామంలో విషం తీసుకుని దండు బబుల్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా వార్డు సభ్యుడిగా గెలు పొందిన దండు భానుచందర్ ఈ విధంగా మృతి చెందడం గ్రామంలో కలకలం రేపింది. గ్రామస్తుల సమాచారం మేరకు ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యకు కారణమని ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనకు నిరసనగా మృతుడి ప్రియురాలి ఇంటి ముందే పార్థివ దేహాన్ని ఉంచి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు.పార్థివ దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనతో ఐనాపూర్ గ్రామంలో తీవ్ర ఉద్వేగ వాతావరణం నెలకొంది. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన యువకుడి మృతి రాజకీయంగా సామాజికంగా చర్చనీయాంశంగా మారింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలనే

# కోణంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందా...?

చిలుక ప్రసాద్ మండిపాటు...




గోదావరిఖని, **ఆకాంక్ష డిసెంబర్ 26 :** పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలో అక్రమ కూల్చివేతలను నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చిలుక ప్రసాద్ మాట్లాడుతూ, గతంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సింగరేణి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలనే లక్ష్యంతో "సింగరేణి స్థలాల క్రమబద్ధీకరణ పోరాట సమితి" పేరుతో విస్తృత ఉద్యమాలు నిర్వహించామని గుర్తు చేశారు.అన్ని రాజకీయ పక్షాలు, కుల సంఘాలు, మృతి సంఘాలను కలుపుకొని అనేక పోరాటాలు చేసిన ఫలితంగా రాష్ట్రంలోనే తొలిసారిగా రామగుండం ప్రాంతంలో సింగరేణిని ఒప్పించి ఇండ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయించగలిగామని తెలిపారు. ఆ పట్టాల ఆధారంగా వేలాది నిరుపేద కుటుంబాలు నివాస గృహాలు నిర్మించుకొని రోడ్డు పక్కన ఉన్నవారు చిన్నచిన్న షాపులు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. అయితే నేడు అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పట్టాలను బేఖాతరు చేస్తూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని చిలుక ప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. నివాస గృహాలు, షాపులను కూల్చివేసి పేదలను నిరాశ్రయులను చేయడం చూస్తే, గతంలో ఇచ్చిన సుమారు 25 వేల పట్టాలను రద్దు చేసే దిశగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ విధానాలు ఉన్నట్లుగా స్పష్టమవుతోందని ఆరోపించారు.ఈ నేపథ్యంలో గౌరవ శాసన సభ్యులు ఈ విషయంపై పునరాలోచన చేసి, అక్రమ కూల్చివేతలతో నష్టపోయిన బాధిత కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి తరపున డిమాండ్ చేస్తున్నామని చిలుక ప్రసాద్ స్పష్టం చేశారు.

## రాఘవాపూర్ సర్పంచ్ సౌకర్యంతో అయ్యప్ప

## ఆలయానికి కొత్త బోర్ మోటార్ ఏర్పాటు....




పెద్దపల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 26 :** పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో అయ్యప్ప మాలధారుల కోసం సర్పంచ్ తాడి చెట్టు చామంతి శ్రీకాంత్ తక్షణమే చర్య తీసుకొని కొత్త బోర్ మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ దాతృత్వం గ్రామస్తుల మధ్య సన్మానానికి ఘన కారణమైంది. గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద పాత బోర్ మోటార్ కొన్ని రోజులుగా చెడిపోవడం వల్ల అయ్యప్ప స్వాముల పూజలు, ఆలయానికి వచ్చే భక్తుల కోసం నీటి సౌకర్యం లేకపోవడంతో సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని భక్తులు సర్పంచ్ శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు.సర్పంచ్ వెంటనే స్పందించి, స్వంత ఖర్చుతో పాత మోటార్ స్థానంలో నూతన బోర్ మోటార్‌ను కొనుగోలు చేసి, వెంటనే ఇన్‌స్టాల్ చేశారు. ఆలయముద్రణలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అయ్యప్ప దీక్షా కాలంలో భక్తులకు సౌకర్యం కలిగేలా చర్యలు తీసుకున్నారు.అయ్యప్ప స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, మరియు గ్రామస్తులు సర్పంచ్ శ్రీకాంతి చర్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతృత్వం ద్వారా ఆలయానికి కలిగిన సౌకర్యం మరియు భక్తుల సేవకు సర్పంచ్ చూపిన ఆసక్తికి స్వాములు ఎల్లప్పుడూ ఆశీర్వాదాలు అందిస్తారని తెలిపారు. రాఘవాపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీకాంతి దాతృత్వం, సమాజ సేవపై స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తోంది.

## పెద్దపులి ఆరెంద అటవీ ప్రాంతంలో సంచరిస్తోంది....

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... అటవీశాఖ హెచ్చరిక



మంథని, **ఆకాంక్ష డిసెంబర్ 26 :** పెద్దపులి మళ్లీ మంథని వైపు తిరుగుతున్న వార్తలతో స్థానికులు భయాందోళనలో ఉన్నారు. స్థానిక అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పెద్దపులి ఎల్ మడుగు గోదారి తీరాన్ని దాటుతూ ఆరెంద అటవీ ప్రాంతంలో సంచరిస్తోంది. ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు లేకుండా ఉండేందుకు ఆరెంద అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు సలహా ఇచ్చారు. ముఖ్యంగా పంట తోటలు, గోవుల కోసం ఉపయోగించే వనపట్టణాలు మరియు పాథల ప్రాంతాలలో పెద్దపులి కనిపించవచ్చని అటవీశాఖ హెచ్చరించింది.అటవీ అధికారుల సూచన ప్రకారం, ప్రజలు భయం వ్యక్తం చేయకుండా, పెద్దపులి ఎదురైతే వెంటనే 100 లేదా స్థానిక అటవీ కేంద్రాలను కాల్ చేయాలని సూచించారు. స్థానిక అధికారులు మరియు అటవీ బృందం ఈ పెద్దపులిని పట్టుకోవడానికి, ప్రజల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.పెద్దపులి సంచారాలు పెరుగుతున్న నేపథ్యంలో, స్థానికులు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీశాఖ మరింతగా విజ్ఞప్తి చేసింది.

# వెండి జోరు.. దెబ్బకు తారుమారైన లెక్కలు.. ప్రపంచంలోనే మూడో స్థానానికి..



గత కొద్దిరోజులుగా బంగారం, సిల్వర్ ధరలు ఎంత భారీ మొత్తంలో పెరుగుతున్నాయే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెరుగుదలకు అసలు బ్రేక్ అనేదే పడటం లేదు. బంగారంకు తానే తక్కువ అన్నట్లు వెండి ధరలు రికార్డులు స ృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో వెండి సరికొత్త రికార్డును నమోదు చేసింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు భారీగా అందనంత ఎత్తుకి చేరుకుంటున్నాయి. తులం బంగారం ఏకంగా రూ.1.40 లక్షల మార్క్‌కు చేరుకుంది. గత మూడు రోజుల క్రితం రూ.1.34 లక్షల వద్ద కొనసాగిన గోల్డ్.. ఇప్పుడు భారీగా పెరిగి లక్షా 40 వేల మార్క్‌కు చేరుకున్నాయి. గతంలో తులం బంగారం రూ.1.47 లక్షలకు చేరుకుని ఆల్ టైం రికార్డ్ నమోదు చేయగా.. త్వరలోనే ఆ రికార్డును అధిగమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే స్థాయిలో పెంపు కొనసాగితే ఈ ఏడాదిలోనే లక్షన్నర మార్క్‌కు చేరుకునే అవకాశం లేకపోలేదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక బంగారానికి మించి వెండి ధరలు మరింతగా పెరుగుతున్నాయి. 20 రోజుల క్రితం రూ.2 లక్షలు పలికిన కిలో వెండి ఇప్పుడు రూ.2.45 లక్షలకు చేరుకుంది. త్వరలోనే రెండున్నర లక్షలకు చేరుకోనుంది. బుధవారం ఒక్కరోజే కేజీ వెండి ధర రూ.10 వేలు పెరిగింది. ఈ పెరుగుదలతో వెండి అరుదైన రికార్డు స ృష్టించింది. ప్రపంచంలోనే అత్యంత విలువైన పెట్టుబడి అస్సెట్‌గా సిల్వర్ మారింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం ప్రస్తుతం సిల్వర్ 4.04 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం చేస్తే గోల్డ్ తొలి స్థానంలో ఉండగా.. కంప్యూటర్ల తయారీ సంస్థ ఎన్‌విడియా రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు యాపిల్‌ను అధిగమించి సిల్వర్ మూడో స్థానానికి చేరుకుంది. వారం రోజుల్లోనే వెండి ధరలు ఏకంగా 9 శాతం మేర పెరగ్గా.. ఈ ఏడాదిలో వెండిపై పెట్టుడులు పెట్టినవారికి 140 శాతం మేర రాబడి పొందగలిగారు. దీంతో వెండి ప్రపంచంలోనే అతి విలువైన ఇన్వెస్ట్‌మెంట్‌గా మారింది. యూఎస్ ఫెడ్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్న క్రమంలో పెట్టుబడిదారులు పసిడిని సురక్షితంగా భావిస్తూ వీటిపై ఇన్వెస్ట్ చేస్తున్నారు. దీంతో పసిడి ధరలు ఆమాంతం పెరుగుతున్నాయి. అలాగే ఈటీఎఫ్‌ల రూపంలో కూడా సిల్వర్‌పై పెట్టుబడుల ప్రవాహం కొనసాగడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతుంది. వెండిపై ఇన్వెస్టర్లు ఎక్కువ మక్కువ చూపిస్తుండటంతో రానున్న రోజుల్లో రికార్డ్ స్థాయిలో పెరిగే అవకాశముంది.

# బంగారం, వెండి కాదు.. ఇప్పుడు మార్కెట్‌లో దీనిదే హవా.. ఏడాదిలోనే ఎంత పెరిగిందంటే..?




ప్రపంచ మార్కెట్లో రాగి ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ఇప్పుడు దీనిని కొత్త బంగారం లేదా కొత్త వెండి అని అంటున్నారు పిలుస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, డిమాండ్, సరఫరాలో ఆటంకాలు, చైనా ఉత్పత్తి తగ్గింపు వంటివి ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. భవిష్యత్తులో దీన్ని ధరలు ఎలా ఎంటాయి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా మనం పెట్టుబడి అంటే బంగారం, వెండి గురించే ఆలోచిస్తాం. కానీ ఇప్పుడు ప్రపంచ మార్కెట్లో రాగి ధరలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా రాగి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఒక టన్ను రాగి ధర 12,000 డాలర్లు దాటిపోయింది.ఈ ఏడాదిలోనే రాగి ధర 35 శాతం పెరిగింది. 2009 తర్వాత ఇంత భారీగా ధరలు పెరగడం ఇదే మొదటిసారి. అందుకే విశ్లేషకులు దీనిని కొత్త బంగారం లేదా కొత్త వెండి అని పిలుస్తున్నారు. ఈ ధరల పెరుగుదల వెనుక ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి..

### ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు ఏమిటి?

రాగికి ఒక్కసారిగా ఇంత డిమాండ్ పెరగడానికి పారిశ్రామిక భౌగోళిక రాజకీయ కారణాలు ఉన్నాయి.. టెక్నాలజీ ఎనర్జీ డిమాండ్: ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, డేటా సెంటర్ల విస్తరణ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులలో రాగి వినియోగం విపరీతంగా పెరిగింది. అమెరికా సుంకాల భయం: అమెరికా భవిష్యత్తులో విధించబోయే సుంకాల భయంతో, కొనుగోలుదారులు ఇప్పుడే భారీగా రాగిని కొనుగోలు చేసి గిడ్డంగులలో నిల్వ చేస్తున్నారు. సరఫరాలో ఆటంకాలు: ఇండోనేషియాలోని ప్రధాన గనిలో ప్రమాదం, కాంగోలో గనుల్లో వరదలు, చిలీలో గని పేలుడు వంటి ఘటనల వల్ల ఉత్పత్తి తగ్గింది.చైనా కోత: ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారు అయిన చైనా 2026లో తన రాగి ఉత్పత్తిని 10శాతం తగ్గించనున్నట్లు ప్రకటించడం మార్కెట్‌ను వేడెక్కించింది.

### రాగిని కొత్త బంగారం అని ఎందుకు అంటున్నారు?

ఒకప్పుడు కేవలం వస్తువుల తయారీకే పరిమితమైన రాగి, ఇప్పుడు ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెడుతోంది. డిమాండ్ ఎక్కువగా ఉండటం, సరఫరా తక్కువగా ఉండటంతో దీనిని కొత్త బంగారం లేదా కొత్త వెండి అని పిలుస్తున్నారు.

### 2026లో ధరలు తగ్గుతాయా?

ప్రముఖ ఆర్థిక సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా ప్రకారం.. 2026 నాటికి ఈ ధరలు కొంచెం తగ్గే అవకాశం ఉంది. అప్పట్లో టన్ను ధర 10,000 డాలర్ల నుండి 11,000 డాలర్ల మధ్య ఉండవచ్చని సమాచారం. అంటే ధరలు భారీగా పడిపోకపోయినా ప్రస్తుతం ఉన్నంత వేగంగా పెరగకపోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా పెరిగి, మార్కెట్ సమతుల్యత సాధించడం వల్ల ధరలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో రాగి పాత్ర కీలకంగా మారడంతో, దీని ధరలు సాధారణ ప్రజల నుండి పారిశ్రామికవేత్తల వరకు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. భవిష్యత్తులో ఇది ఎంతవరకు స్థిరంగా ఉంటుందో చూడాలి.

## ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారా..? ఈ జాగ్రత్తలు తీసుకోకపోతే మీకే నష్టం..

# ఈ విషయాలు తప్పక తెలుసుకోండి


బ్యాంకుల్లో డబ్బులు పొదుపు చేసుకునేందుకు అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయి. సేవింగ్స్ అకౌంట్ గురించి మనందరికీ తెలిసే ఉంటుంది. రోజువారీ ఖర్చులకు ఉపయోగించుకునేందుకు సేవింగ్స్ అకౌంట్ వాడుతూ ఉంటారు. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్ అకౌంట్ డబ్బులు పొదుపు చేసుకోవడానికి ఉపయోగిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ ఎలా చేయాలంటే.. బ్యాంకుల్లో డబ్బులు పొదుపు చేసుకునేందుకు చాలామంది ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తూ ఉంటారు. ఎఫ్‌డీ వల్ల మనం డబ్బులు పొదుపు చేసుకునే డబ్బులపై బ్యాంకులు వడ్డీ అందిస్తుంటాయి. అంతేకాకుండా మన డబ్బులను అవసరమైన సమయంలో ఎప్పుడైనా విత్ డ్రా చేసుకుని ఎఫ్‌డీ అకౌంట్ క్లోజ్ చేయవచ్చు. బ్యాంకులతో పాటు పోస్టాఫీసులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియర్ కంపెనీస్ (ఎన్‌ఎఫ్‌బీసీ)లలో కూడా ఎఫ్‌డీ చేసుకోవచ్చు. కొంతమంది ముందుచూపు లేకుండా ఎలా పడితే అలా చేస్తూ ఉంటారు. ఎఫ్‌డీ చేసేముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మీరు అధిక ఆదాయం కూడా పొందోచ్చు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒకే ఎఫ్‌డీ చేయవద్దు

మీ దగ్గర ఉన్న సొమ్మునంతా ఒకేసారి ఎఫ్‌డీ చేయవద్దు. పలు దఫాలుగా వేర్వేరు ఎఫ్‌డీలు చేయండి. ఒక ఎఫ్‌డీకి మరో ఎఫ్‌డీకి గ్యాప్ ఉండేలా చూసుకోండి. వేర్వేరు టెన్యూర్స్‌లో ఎఫ్‌డీలు చేయండి. ఒకేసారి కాకుండా టెన్యూర్స్ వేర్వేరుగా ఉండటం వల్ల మీ పెట్టుబడి ఎక్కువ కాలం ఉంటుంది. అలాగే వేర్వేరు సమయాల్లో మెచ్యూరిటీ అవ్వడం వల్ల మీకు కూడా అవసరమైన సమయాల్లో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ మీపై పెద్దగా ప్రభావం పడదు.

### వడ్డీని ఇలా చేయండి

ఇక ఎఫ్‌డీ కాలవ్యవధి పూర్తయిన తర్వాత వచ్చే వడ్డీని ఖర్చు చేయకండి. ఆ డబ్బును ప్రిన్సిపల్ అమౌంట్‌తో కలిపి కొత్త ఎఫ్‌డీ వేయండి. దీని ద్వారా మీ నగదు కొన్నేళ్లల్లో మరింతగా పెరుగుతోంది. దీనినే కాంపౌడింగ్ అని పిలుస్తారు. ఇక ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సెక్షన్ 8సీ ప్రకారం ఇన్‌కమ్ ట్యాక్స్ మినహాయింపు ఉంటుంది. దీని వల్ల మీకు ట్యాక్స్ ఆదా అవుతుంది. అందుకే ఐదేళు




ు ఉండేలా చూసుకోండి.

### వేర్వేరు బ్యాంకుల్లో..

ఒకే బ్యాంకులో కాకుండా వేర్వేరు బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయండి. ప్రతీ బ్యాంక్ డిపాజిట్‌పై మీకు రూ.5 లక్షల బీమా కవరేజ్ లభిస్తుంది. దీని వల్ల మీ డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయి. ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్న బ్యాంకులను ఎంచుకోండి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎక్కువ వడ్డీ ఇస్తుంటేరీ దానినే ఎంచుకోండి.

# న్యూ ఇయర్ వేళ షాకిచ్చే న్యూస్..

# మొబైల్ రీఛార్జ్ ధరలు పెంపు..! ఏ రీఛార్జ్‌పై ఎంతంటే..?



కొత్త సంవత్సరంలో మొబైల్ వినియోగంపై చేసే ఖర్చు మరింత పెరగనుంది. సామాన్యులపై మరో బండ వేసేందుకు టెలికాం కంపెనీలు సిద్ధమవుతున్నాయి. అదే రీఛార్జ్ ధరల పెంపు.. త్వరలోనే దీని గురించి ప్రకటన విడుదల కానుంది. ఏ రీఛార్జ్ ధరలు ఎంతవరకు పెరుగుతాయంటే.. మొబైల్ వినియోగదారులకు కొత్త ఏడాదిలో షాక్ తగలనుంది. రీచార్జ్ ధరలు ఊహించని స్థాయిలో పెరగనున్నాయి. ఏకంగా 16 నుంచి 20 శాతం వరకు టారిఫ్ ధరలు పెరగనున్నాయి. 2026 జనవరి ప్రారంభంలోనే పెంచేందుకు టెలికాం కంపెనీలు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. కొత్త ఏడాది స్టార్ట్ అవ్వగానే వెంటనే ప్రకటన చేసేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాయి. కొత్త సంవత్సరంలోకి హ్యాపీగా అడుగుపెట్టాలనుకుంటున్న ప్రజలకు ఇది చేదువార్తగానే చెప్పవచ్చు. దీని ప్రభావంతో మొబైల్ వినియోగదారులకు ఖర్చు మరింత పెరగనుంది. ఒక రీఛార్జ్‌పై ఏకంగా రూ.100 మేర పెంచనున్నారని తెలుస్తోంది.

### రీఛార్జ్‌లపై పెంపు ఇలా..

ప్రస్తుతం ఎయిర్‌టెల్ 28 రోజుల వ్యాలిడిటీ గల బేసిక్ 5జీ ప్లాన్ రూ.319కు లభిస్తుంది. జనవరిలో ఈ ప్లాన్ ధర రూ.419 కానుంది. అంటే మీపై అదనంగా రూ.100ల భారం పడనుంది. ఇక జియో బేసిక్ రీచార్జ్ ప్లాన్ రూ.299కే ప్రస్తుతం అందుబాటులోకి ఉంది. దీని ధర కూడా రూ.359కు పెంచే అవకాశముందని తెలుస్తోంది. ఇక రూ.349లుగా ఉన్న 28 రోజుల వ్యాలిడిటీతో కూడిన 5జీ ప్లాన్ రూ.429కి పెరగవచ్చు.

### డేటా ప్లాన్ల ధరలు

ఇక డేటా ప్లాన్ల ధరలు కూడా అధికం కానున్నాయి. వొడాఫోన్ ఐడియా ప్రస్తుతం 28 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 1జీబీ డేటాతో అందిస్తున్న ప్లాన్ ధర రూ.340గా ఉండగా.. త్వరలో ఇది రూ.419 కానుంది. ఇక 56 రోజుల వ్యవధిలో రోజువారీ 2జీబీ డేటా అందించే ప్లాన్ ధర రూ.579 నుంచి రూ.699కి చేరుకోనుంది.

### త్వరలోనే షాక్

ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా కంపెనీలన్నీ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్, డేటా రీచార్జ్‌ల ధరలన్నీ పెంచనున్నాయి. 20 శాతం వరకు పెంచవచ్చని మార్కెట్‌ను రీసెర్చ్ చేసి అంచనా వేస్నే మోర్గాన్ స్టాన్లీ సంస్థ తెలిపింది. 2026లో యావరేజ్ రెవెన్యూ పర్ యూజర్ పెంచాలని టెలికాం కంపెనీలు నిర?యించాయని ,దీని వల్ల రీఛార్జ్ ధరలు పెంచనున్నాయని తన నివేదికలో స్పష్టం చేసింది. ప్రతీ ఏటా టెలికాం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచుతున్నాయని, వచ్చే ఏడాది కూడా అదే జరగనుదని పేర్కొంది. అతి త్వరలోనే పెంపు చూడవచ్చని

## న్యూ ఇయర్ వేళ ఎస్బీఐ నుంచి దిమ్మతిరిగే న్యూస్..

## అదుతి ప్రయోజనాలతో కొత్త స్కీమ్ లాంచ్..




నూతన సంవత్సరం వస్తుండటంతో కస్టమర్లకు ఎస్‌బీఐ గుడ్‌న్యూస్ అందించింది. అదిరిపోయే ఆఫర్లతో ఓ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌ను కొత్తగా ప్రారంభించింది. ఇందులో డిపాజిట్ చేసినవారికి అనేక సదుపాయాలు కల్పిస్తోంది. లోన్ పొందే సౌకర్యంతో పాటు ఓవర్ డ్రాఫ్ట్ బెనిఫిట్ కూడా ఇస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బ్యాంకింగ్ కస్టమర్లకు గుడ్‌న్యూస్. దేశంలోనే నెంబర్ వన్ ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రజలకు న్యూ ఇయర్ సందరరేగా అద్భుతమైన కొత్త స్కీమ్‌ను ప్రవేశపెట్టింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి పొందగలిగే నూతన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని లాంచ్ చేసింది. అధిక వడ్డీ అందించే ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌లో డబ్బులు పెట్టుబడి పెడితే అధిక రిటర్న్స్ అందుకోవచ్చు. ఈ కొత్త ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.

### ఎస్‌బీఐ గ్రీన్ రూపీ టర్మ్ డిపాజిట్

గ్రీన్ రూపీ టర్మ్ డిపాజిట్ పేరుతో దీనిని ఎస్బీఐ ప్రారంభించింది. ఈ పథకంలో భారత్‌లో నివసించేవారితో పాటు ప్రవాస భారతీయులు, ఎన్ఆర్ఐలు పెట్టుబడి పెట్టవచ్చు. మూడు కాల పరిమితులతో మనం ఇన్వెస్ట్ చేయవచ్చు. 1,111, 1,777, 2,222 రోజుల కాలపరిమితులు ఎంచుకుని పెట్టుబడి పెట్టవచ్చు. ప్రస్తుతం ఎస్‌బీఐ బ్రాంచుకి వెళ్లి ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టే అవకాశం ఉండగా.. త్వరలో యోనో యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా ఇన్వెస్ట్ చేసే వెసులుబాటు రానుంది.

### వడ్డీ రేట్లు ఎంతంటే..?

1,111 రోజుల టెన్యూర్ ఎంచుకున్నవారికి 6.65 శాతం, 1,777 కాలపరిమితితో 6.65 శాతం, 2,222 రోజుల కాలవ్యవధి ఎంచుకుంటే 6.40 శాతం వడ్డీ లభిస్తుంది. ఇక సీనియర్ సిటిజన్లు, ఎస్‌బీఐ ఉద్యోగులు, ఎన్ఆర్ఐ కస్టమర్లకు అధిక వడ్డీ ఆఫర్ చేస్తోంది.

### ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం

ఇక ఈ పథకం ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినవారికి లోన్, ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. మీ అకౌంట్లో డబ్బులు లేనప్పుడు ఓవర్ డ్రాఫ్ట్ బెనిఫిట్ ఉపయోగించుకోవచ్చు. ఇక టీడీఎస్ ఈ పథకానికి వర్తిస్తుంది. ఈ పథకం ద్వారా సమీకరించిన నిధులను పర్యావరణ అనుకూల ప్రాజెక్టులకు ఉపయోగించనున్నారు. తక్కువ రిస్క్ ఎక్కువ రాబడి కావాలనుకునేవారికి ఇది మంచి ఎంపిగా చెప్పవచ్చు.

## మెట్రో నగరాలకు పోటీగా బెజవాడ..


# ఆన్‌లైన్ షాపింగ్‌లో సరికొత్త రికార్డ్!



ఒకప్పుడు ఇంట్లోకి అవసరమైన కిరాణా సరుకులు కొనాలంటే కాగితంపై రాసుకొని దుకాణానికి వెళ్లేవారు. కానీ ఇప్పుడు కాలం మారింది. దీంతో కొనుగోలు విధానం కూడా మారిపోయింది. ఇప్పుడు మొబైల్‌లో ఒక్క క్లిక్ చేస్తే చాలు.. బిస్కెట్ ప్యాకెట్ నుంచి ఖరీదైన గ్యాడ్జెట్ వరకు అన్ని నిమిషాల్లో ఇంటి తలుపు తడుతున్నాయి. అయితే ఈ మారుతున్న ట్రెండుకు విజయవాడ వాసులు సరికొత్త అర్థం చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ఇప్పుడు రాష్ట్రంలోనే ప్రధాన వ్యాపార కేంద్రంగా పేరు పొందింది. 2025లో పూర్తిగా కొత్త తరహా షాపింగ్ కల్చర్‌ను నమోదు చేసింది. నిత్యవసర కూరగాయల నుంచి ప్రీమియం ఉత్పత్తుల వరకు అన్ని ఆన్లైన్లోనే ఆర్డర్లు చేస్తూ కార్పొరేట్ నగరాలకు దీటుగా నిలుస్తోంది. ఉదయం లేవగానే ఉప్పు , పప్పులతో మొదలై.. రాత్రి పడుకునే లోపు బ్యూటీ ప్రొడక్ట్స్ , ఎలక్ట్రానిక్స్ వరకు అన్ని డోర్ డెలివరీనే ప్రజలు ఎంచుకుంటున్నారు. ఇటీవల దేశంలో ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థలో ఒకటైన ఇన్స్టామార్ట్ విడుదల చేసిన నివేదిక ఈ మార్పులు స్పష్టంగా చూపిస్తుంది. గత ఏడాదితో పోలిస్తే విజయవాడలో అనేక కేటగిరీలలో కొనుగోలు ఆశ్చర్యకరంగా పెరిగినట్లు వెల్లడించి. నివేదిక ప్రకారం చూస్తే.. బ్యాగులు , వాలెట్ల ఆర్డర్లు ఏకంగా 538% పెరిగాయి. క్రీడలు , ఫిట్నెస్ పరికరాలు 495% , బ్యూటీ ప్రొడక్ట్స్ , ఆభరణాల్లో 330% , బొమ్మలలో 240% , ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో 223% వ ృద్ధి నమోదు అయింది. ఉదయం వేళల్లో ముఖ్యంగా నిత్యవసర సరుకులు ఆర్డర్లు అధికంగా ఉంటున్నాయి. వాటిలో చుక్కకూర మొదటి స్థానంలో ఉండగా.. ఉల్లిపాయలు , టమాటాలు , తర్వాత స్థానాల్లో ఉన్నాయి. బంగాళదుంపలు , సన్ఫ్లవర్ ఆయిల్ వంటి ఉత్పత్తుల డిమాండ్ కూడా గణనీయంగా పెరిగింది. థమ్సు అప్ , లేస్ , బింగో , కురుకురే , పంచదార , బిస్లరీ , విమ్ వంటి బ్రాండ్ల వినియోగదారుల ఎంపికతో ముందంజలో కొనసాగుతున్నాయి.. ఇక ప్రీమియం షాపింగ్ విషయానికి వస్తే.. విజయవాడ నగరానికి చెందిన ఓ వ్యక్తి ఒక్క ఏడాదిలోనే 3.62 లక్షల విలువైన ఉత్పత్తులు కొనుగోలు చేసి టాప్ లో నిలిచారు.. మరో నలుగురు 3 లక్షల పైగా ఖర్చు చేసినట్లు నివేదిక చెప్తుంది. ఇవన్నీ బెజవాడ వాసులు నాణ్యత సౌకర్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు అన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

## వామ్మో.. నాన్‌స్టాప్‌గా పెరుగుతున్న బంగారం ధరలు..

## లేటెస్ట్‌గా తులం ఎంతుందంటే..



రూపాయి బలహీనత ప్రభావవం, ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతో.. బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధర ఏకంగా లక్షా 40 వేల మార్క్ కు చేరుకుంది. ముమ్ముందు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. పసిడి ధరలు భగ్గుమంటున్నాయి.. రూపాయి బలహీనత ప్రభావవం, ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతో.. బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వఛమైన పసిడి ధర ఏకంగా లక్షా 40 వేల మార్క్ కు చేరుకుంది. వారం రోజుల్లోనే బంగారం ధర దాదాపు 4వేల వరకు పెరిగింది. అయితే.. అంతర్జాతీయంగా పసిడి ధరలు భారీగా.. పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని, ముమ్ముందు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. గోల్డ్, సిల్వర్ ధరలు పెరిగాయి.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. బుధవారం (డిసెంబర్ 24 2025) ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.380 మేర పెరిగి.. రూ.1,38,930 గా ఉంది. 22 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.350 మేర పెరిగి.. 1,27,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.10వేల మేర పెరిగి.. 2,33,000 గా ఉంది. అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

### ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..


హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,38,930, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,27,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,44,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,38,930, 22 క్యారెట్ల ధర రూ.1,27,350 ఉంది. కిలో వెండి ధర రూ.1,44,000 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,39,080, 22 క్యారెట్ల ధర రూ.1,27,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,33,000 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,38,930, 22 క్యారెట్ల ధర రూ.1,27,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,33,000 లుగా ఉంది.

## ప్రధానమంత్రి జాతీయ బాలల అవార్డు అందుకున్న యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ



భారత యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి శుక్రవారం (డిసెంబర్ 26) చిరస్మరణీయమైన రోజుగా నిలిచింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే వైభవ్ ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి జాతీయ బాలల అవార్డును అందుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. ఈ అవార్డును న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనకు ప్రదానం చేశారు. భారతదేశంలో 5 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు గల పిల్లలకు క్రీడలు, వీరత్వం, వినూత్న ఆలోచనలు, విజ్ఞానం, సామాజిక సేవ, సంస్కృతి వంటి రంగాల్లో అసాధారణ ప్రతిభ చూపిన వారికి ఈ అవార్డును అందజేస్తారు. ఈ ఏడాది మొత్తం 20 మంది పిల్లలను ఈ అవార్డుకు ఎంపిక చేయగా, అందులో వైభవ్ సూర్యవంశీ ఒకరిగా నిలిచారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరుకావాల్సి రావడంతో వైభవ్, బిహార్ జట్టు తరఫున విజయ్ హజారే ట్రోఫీ2025-26 సీజన్‌లో రెండో మ్యాచ్‌కు దూరమయ్యాడు. అంతకుముందు మ్యాచ్‌లో అరుణాచల్ ప్రదేశ్‌పై వైభవ్ అద్భుతమైన 190 పరుగుల ఇన్నింగ్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. కాగా, కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డు గ్రహీతలందరినీ అభినందిస్తూ, 'మీ విజయాలు దేశానికి స్ఫూర్తినిస్తాయి. ఇలాంటి ప్రతిభావంతుల వల్లే భారత్ ప్రపంచంలో మెరుగ్గా నిలుస్తోంది' అని వ్యాఖ్యానించారు. పిల్లల విజయంలో వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల పాత్రను కూడా ఆమె ప్రశంసించారు.ఇదిలా ఉండగా.. ప్రస్తుత విజయ్ హజారే ట్రోఫీ సీజన్‌లో వైభవ్ ఆడే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు సమాచారం. ఆయన పూర్తి దృష్టి ఇప్పుడు అండర్-19 క్రికెట్‌పైనే ఉంది. జనవరి 15 నుంచి ప్రారంభమయ్యే అండర్-19 వరల్డ్ కప్‌కు భారత అండర్-19 జట్టులో వైభవ్‌కు చోటు దక్కుతుందని క్రీడా వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## ఎమోషనల్ సపోర్ట్ కోసం ఏఐ..
## 33 మందికి అదే బెస్ట్ ఫ్రెండ్ !



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు కేవలం సాంకేతికపరమైన అంశాలకే పరిమితమై లేదు. మానవులకు భావోద్వేగ మద్దతును అందించడంలోనూ కీ రోల్ పోషిస్తోంది. యూకేకు చెందిన ఏఐ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన నిపుణులు 2,028 మంది అడల్ట్స్‌పై నిర్వహించిన మొదటి ఫ్రాంటియర్ ఏఐ ట్రెండ్స్ రిపోర్ట్ ప్రకారం.. మూడింట ఒక వంతుమంది (సుమారు 33 శాతం) ఇప్పుడు ఏఐని ఎమోషనల్ సపోర్ట్ లేదా సామాజిక సంభాషణల కోసం ఉపయోగిస్తున్నారు. కాగా ఇందులో 8 శాతం మంది వారానికి ఒకసారి, 4 శాతం మంది ప్రతిరోజూ ఏఐని భావోద్వేగ అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అత్యధికంగాచాట్ జీపీటీ వంటి సాధారణ చాట్‌బాట్‌లు (సుమారు 60 శాతం) వరకు భావోద్వేగ మద్దతు కోసం ఉపయోగించబడుతున్నాయి. తర్వాత అలెక్సా వంటి వాయిస్ అసిస్టెంట్‌లను ఉపయోగిస్తున్నారు. చాలా మంది వినియోగదారులు ఏఐతో సానుకూల అనుభవాలు పొందుతున్నప్పటికీ, కొన్ని హై-ప్రొఫైల్ కేసుల్లో ప్రతికూల ప్రభావాలు చూపిన సందర్భాలు కూడా ఉన్నాయి. తరచుగా ఏఐని ఉపయోగించడానికి అలవాటు పడటంవల్ల అది అందుబాటులో లేనప్పుడు ఆందోళన, డిప్రెషన్ వంటి విత్‌డ్రాయల్ లక్షణాలు సైతం కొందరిలో కనిపిస్తున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అయినప్పటికీ ఏఐకి రోజు రోజుకి ఆదరణ పెరుగుతోంది. పైగా ఇది కేవలం టూల్ మాత్రమే కాదు, వినియోగదారుల్లో అనేకమందికి అదొక సహచరుడిగా, స్నేహితుడిగా మారుతోంది.

## బాక్సింగ్ డే టెస్టులో 'బౌలర్ల హవా
## తొలిరోజే 20 వికెట్లు డౌన్- 124 ఏళ్లలో ఇదే తొలిసారి
### ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ బాక్సింగ్ డే టెస్టు
### తొలి రోజు బౌలర్లదే పూర్తి ఆధిపత్యం- నిప్పులు చెరిగిన పేసర్లు



మెల్?బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో తొలి రోజు పూర్తిగా బౌలర్లే ఆధిపత్యం ప్రదర్శించారు. యాషెస్?లో భాగంగా జరుగుతున్న ఈ నాలుగో టెస్టులో మొదటి రోజే 20 వికెట్లు నేలకూలాయి. దీంతో మొదటి రోజే రెండు జట్ల తొలి ఇన్నింగ్స్? ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియాను 152 పరుగులకు ఇంగ్లాండ్ ఆలౌట్ చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్?ను ఆసీస్? 110 పరుగులకే కుప్పకూల్చింది.


### నిప్పులు చెరిగిన పేసర్లు

తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్?ను ఇంగ్లాండ్ పేసర్లు జోష్ టంగ్, గస్ అట్కిసన్? అద్భుతంగా కట్టడి చేశారు. ఫామ్?మీదున్న ఆసీస్ బ్యాటర్లకు కళ్లెం వేశారు. ఏడో ఓవర్ తొలి బంతికే ఆసీస్ పతనం ప్రారంభమైంది. అట్కిసన్ వేసిన అద్భుత బంతికి ట్రావిస్ హెడ్ (12) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత ఆసీస్ వరుసగా వికెట్లు కోల్పోయింది. నేసర్ (35) జట్టులో టాప్ స్కోరర్. ఇంగ్లాండ్? బౌలర్లలో టంగ్ 5 వికెట్లతో అదరగొట్టగా, అట్కిసన్ 2, బ్రెండన్ కార్స్, బెన్ స్టోక్స్ చెరో 1 వికెట్ పడగొట్టారు. ఆసీస్?ను తక్కువ స్కోర్?కే ఆలౌట్ చేసిన ఆనందం ఇంగ్లాండ్?కు ఎంతోసేపు నిలవలేదు. ఎందుకంటే ఇంగ్లాండ్ ఇంకా దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంది. పేస్?కు సహకరిస్తున్న పిచ్?పై కంగారూ బౌలర్లు మరింత రెచ్చిపోయారు. ఫలితంగా 8 పరుగులకే ఇంగ్లాండ్ 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. టాప్ 3 బ్యాటర్లు జాక్ క్రేలీ (5), బెన్ డకెట్ (2), జకాబ్ బెతెల్ (0) ఘోరంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్ల విధ్వంసానికి ఎనిమిది మంది సింగిల్ డిజిట్ స్కోర్?కే పరిమితమయ్యారు. హ్యారీ బ్రూక్ 41 పరుగులతో జట్టులో టాప్? స్కోరర్?గా నిలిచాడు. నెసర్ 4 వికెట్లతో రాణించగా, బొలాండ్ 3, మిచెల్ స్టార్క్ 2, కామెరూన్ గ్రీన్ 1 వికెట్ దక్కించుకున్నారు.

### 124 ఏళ్లలో తొలిసారి!

అలా ఈ టెస్టులో తొలి రోజే మొత్తం 20 వికెట్లు పడ్డాయి. ఈ 20 వికెట్లను దక్కించుకుంది కూడా ఫాస్ట్ బౌలర్లే కావడం ఇక్కడ మరో విశేషం. అయితే యాషెస్ సిరీస్?లో ఇలా మొదటి రోజే ఇరుజట్లు ఆలౌట్ అవ్వడం 124 ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా ఇలా 1902 జనవరిలో మొదటి రోజు 25 వికెట్లు నేలకూలాయి. అది కూడా ఇదే మైదానంలో కావడం విశేషం. ఇక ఓవరాల్?గా మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఒకే రోజు 20 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడటం ఇది నాలుగోసారి. ఇక తొలి రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్?లో ఆస్ట్రేలియా 4-0తో ఉంది. క్రీజులో ట్రావిస్ హెడ్ (0), స్కాట్ బొలాండ్ (4) ఉన్నారు. అయితే పిచ్ బౌలర్లకు ఎక్కువగా సహకరించడంతో రెండో ఇన్నింగ్స్?లో ఓపెనింగ్ జోడీ మార్చి, మరో కీలక వికెట్ పడకుండా ఆసీస్ జాగ్రత్త పడింది. ఈ మార్పులో భాగంగానే

## క్రానిక్ స్ట్రెస్.. గుండెకు రిస్క్..!! సెల్ఫ్ కేర్ ముఖ్యమంటున్న నిపుణులు



ఉరుకులూ పరుగుల జీవితంలో ప్రస్తుతం చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. %+గాుఱఱ% ఇండియా ఫిట్ రిపోర్ట్ ప్రకారం 2023 నాటికి మన దేశంలో ఏటా 24 శాతం మంది ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. రోజువారీ పని విధానం, ఆర్థిక పరమైన సమస్యలే ఇందుకు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. స్ట్రెస్ సహజమే అయినప్పటికీ దీర్ఘకాలికంగా కొనసాగితే మాత్రం గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి దాని నుంచి బయటపడాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. అందుకోసం ఉపయోగపడే కొన్ని టెక్నిక్స్ ఏమిటో ఇప్పుడు చూద్దాం.

### సెల్ఫ్‌కేర్ ముఖ్యం

చాలా మంది పని ఒత్తిడి, వివిధ సమస్యలతో సఫర్ అయ్యే క్రమంలో తమను తాము నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ పరిస్థితి క్రమంగా మానసిక, శారీరక అనారోగ్యాలకు దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు అధిక ఒత్తిడి గుండెపై ప్రభావం చూపడంవల్ల బ్లడ్ ప్రెజర్, గుండె జబ్బులు వంటివి డెవలప్ కావడానికి కూడా దారితీస్తుంది. అందుకే మీరు ఎంత బిజీగా ఉన్నా.. స్వీయ సంరక్షణపై దృష్టి పెట్టాలి. ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగలరని గుర్తుంచుకోండి.

### ఫిజికల్ యాక్టివిటీస్

ఒత్తిడి నుంచి రిలీఫ్ కావడంలో ఫిజికల్ యాక్టివిటీస్ అద్భుతంగా పనిచేస్తాయి. సో.. డైలీ వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్, ఏరోబిక్స్ వంటివి చేస్తూ ఉండాలి. ఇవన్నీ గుండెపై ఒత్తిడిని తగ్గిస్తాయి. నిజానికి ఒత్తిడిలో ఉన్నప్పుడు కార్టిసాల్ హార్మోన్ రిలీజ్ అయి మిమ్మల్ని అనారోగ్యానికి గురి చేస్తుంది. రోజూ వ్యాయామాలు చేయడంవల్ల దీనికి చెక్ పెట్టవచ్చు. ఎందుకంటే ఫిజికల్ యాక్టివిటీస్ మెదడులో ఎండార్ఫిన్‌ల విడుదలను ప్రేరేపించడంవల్ల మీలో ఒత్తిడిని పూర్తిగా తగ్గిస్తాయి. అందుకే వ్యాయామాలకు సమయం కేటాయించండి. కనీసం రోజూ 150 నిమిషాలైనా ఫిజికల్ యాక్టివిటీస్‌లో పాల్గొనాలంటున్నారు నిపుణులు.

### సమతుల్య ఆహారంతో చెక్

గుండెపై ఒత్తిడి ప్రభావాన్ని తగ్గించడంలో సమతుల్య ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి మీ రోజువారీ డైట్‌లో తాజా కూరగాయలు, పాలు, పండ్లు, తృణ ధాన్యాలు, లీన్ ప్రోటీన్స్ వంటివి ఉండేలా చూసుకోండి. ప్రాసెస్డ్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, హై షుగరింగ్ స్నాక్స్ వంటివి తీసుకోవడం మానుకోవాలి. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

### పీస్‌ఫుల్ మైండ్

మనసు ప్రశాంతంగా ఉంటే చాలా వరకు అనారోగ్యాలు దూరం అవుతాయని నిపుణులు చెబుతుంటారు. అందుకే మైండ్ ఫుల్ నెస్, రిలాక్సేషన్ టెక్నిక్స్ ఫాలో అవ్వాలంటున్నారు నిపుణులు. దీనివల్ల ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బులను తగ్గించడంలో సహాయపడుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు, మెడిటేషన్, యోగా, ఇతర వ్యాయామాలు ఇందుకు దోహదం చేస్తాయి.

### కుటుంబంతో గడపండి

కుటుంబ సభ్యులతో లేదా ఎప్పుడూ మీకు ఎమోషనల్ సపోర్ట్‌గా నిలిచే నమ్మకమైన వ్యక్తితో మాట్లాడటంవల్ల మీలోని దీర్ఘకాలిక ఒత్తిడి చాలా వరకు దూరం అవుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. అధ్యయనాలు కూడా అదే పేర్కొంటున్నాయి. మీరు ఎదుర్కొంటున్న సమస్యను ఫ్యామిలీ మెంబర్స్‌తో, మీ ప్రియమైన వారితో షేర్ చేసుకోవడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారు. అంతేకాకుండా సానుభూతి, ఎమోషనల్ సపోర్ట్ లభించడంవల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. వీటన్నింటితో పాటు మిమ్మల్ని ఒత్తిడికి గురిచేసే పరిస్థితులను నివారించడానికి హెల్తీ లైఫ్ స్టైల్, హెల్తీ డైట్ మెయింటైన్ చేయడం మర్చిపోవద్దు అంటున్నారు నిపుణులు.

## తక్కువ తాగినా క్యాన్సర్ ముప్పు ఎక్కువే - తాజా పరిశోధనలో కీలక విషయాలు!

### మద్యం ఎంత తీసుకున్నా ఆరోగ్యానికి ప్రమాదమేనట!
### - తేల్చిచెప్పిన అంతర్జాతీయ అధ్యయనం



ఉద్యోగం వస్తే పార్టీ. పెళ్లి కుదిరితే పార్టీ. ప్రమోషన్ వస్తే పార్టీ. ఫ్రెండ్స్ వస్తే పార్టీ. ఫ్రెండ్స్ వెళ్తే పార్టీ. ఇలా ఏదో ఒక కారణంతో మద్యం తాగడం ఎక్కువైపోయింది. అయితే చాలా మందిలో ఒక అపోహ ఉంది. ఎప్పుడో ఒకసారి మద్యం తాగితే, అది కూడా మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ప్రమాదం లేదని అనుకుంటారు. కానీ, ఆ భావన పూర్తిగా తప్పు అంటోంది తాజా అధ్యయనం. స్వల్ప మోతాదులో మద్యం తీసుకున్నా కూడా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తల అధ్యయనం నిర్ధారించింది. రోజుకు 9 గ్రాముల (దాదాపు 12 మిల్లీ లీటర్ల) మద్యం తీసుకున్నా కూడా నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం 50 శాతం ఎక్కువనీ, నాటుసారా తాగితే ఆ ప్రమాదం 87 శాతానికి పెరుగుతుందని అధ్యయనం పేర్కొంది. 2010-2021 మధ్య కాలంలో 1803 మంది బకల్ మ్యుకోసా (నోటి క్యాన్సర్) పీడితులనూ, 1903 మంది ఆరోగ్య వంతులనూ శాస్త్రవేత్తలు అధ్యయనం చేశారు. వీరు పరిశీలించిన వ్యక్తుల్లో 35-54 ఏళ్లవారే ఎక్కువగా ఉన్నారు. వారిలో 25- 45 ఏళ్ల వారిలో నోటి క్యాన్సర్ కేసులు ఎక్కువగా కనిపించాయట. ముఖ్యంగా, నోటి క్యాన్సర్ బాధితుల్లో 62 శాతం మద్యం తాగడంతోపాటు గుట్కా నమిలిన కేసులు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది. అంటే, దేశంలో ప్రతి 10 క్యాన్సర్ కేసుల్లో ఒకటి నోటి క్యాన్సర్ కేసుగా నమోదు అవుతోందట.

### మద్యం, పొగాకు

మద్యం, పొగాకు వినియోగం తరచుగా ఒకదానికొకటి ముడిపడి ఉంటారు. ఆల్కహాల్, పొగాకును ఒకేసారి వాడటం వల్ల నోటి క్యాన్సర్ ప్రమాదం నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుందట. కానీ, ఎంతకాలం పొగాకు వాడినప్పటికీ, నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరగడానికి ఆల్కహాల్ ఒక కారణమని పరిశోధకులు చెబుతున్నారు. ఇథనాల్ నోటి లోపలి పొరను దెబ్బతీయడం వల్ల ఆ పొర పల్చబడుతుంది. ఆ సమయంలో పొగాకు నమిలితే అందులోని క్యాన్సర్ కారకాలు, విషపదార్థాలులు చాలా సులువుగా నోటి కణాల్లోకి చొచ్చుకుపోతాయని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా క్యాన్సర్ వచ్చే ముప్పు మరింత పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

### స్థానిక, విదేశీ మద్యం :

మద్యం తాగని వారితో పోలిస్తే, మద్యం సేవించిన వారికి ఈ నోటి క్యాన్సర్ ప్రమాదం 68 శాతం ఎక్కువగా ఉంటుందని జర్నల్ ప్రచురించింది. అయితే.. "క్వాలిటీ మద్యం" నష్టాన్ని తగ్గిస్తుందని చాలా మంది భావిస్తుంటారు. కానీ, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మద్యం బ్రాండ్లను తీసుకున్నా కూడా నోటి క్యాన్సర్ ముప్పు 72 శాతంగా ఉంటుందట. స్థానికంగా తయారుచేసిన పానీయాలను ఎంచుకునే వారికైతే ఈ ముప్పు 87 శాతం పెరుగుతుందట. స్థానిక ఆల్కహాల్?లో మెథనాల్, ఎసిటాల్ డిహైడ్ వంటి విషపదార్థాలు ఉండటంతో ప్రమాద తీవ్రత ఇంకా ఎక్కువగా ఉంటుందట.

### దేశంలో పెరుగుతున్న కేసులు :

భారతదేశంలో నోటి క్యాన్సర్ కేసులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. క్యాన్సర్ బారిన పడిన వారిలో 43 శాతం మంది మాత్రమే ఐదు సంవత్సరాలకు పైగా జీవిస్తున్నారట. మేఘాలయ, అస్సాం, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో, మద్యం వల్ల కలిగే నోటి క్యాన్సర్ కేసులు 14 శాతం కంటే ఎక్కువగా ఉన్నాయట. నోటి క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించకపోతే, అది దవడ ఎముకలు, మెడ ప్రాంతాలకు వ్యాపించి, శస్త్రచికిత్సను మరింత కష్టతరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.మొత్తంగా చూసుకున్నప్పుడు ఆరోగ్యకరమైన స్థాయిలో మద్యం సేవించడం అనేదేమీ లేదని నిపుణులు చెబుతున్నారు. ఎంత మొత్తంలో తీసుకున్నప్పటికీ, అది ప్రాణాలను బలిగొనే క్యాన్సర్‌కు ప్రవేశ ద్వారం లాంటిదని హెచ్చరిస్తున్నారు. అందువల్ల, ఆరోగ్యకరమైన జీవితానికి మద్యం, పొగాకు రెండింటికీ దూరంగా ఉండడమే ఏకైక మార్గమని తాజా పరిశోధన ద్వారా స్పష్టం చేస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## వీటిని తింటే క్యాన్సర్ దరిచేరదట- 'నీలకంఠ్' బంగాళదుంప గురించి తెలుసా?

### పుష్కలమైన యాంటీ ఆక్సిడెంట్లతో రోగనిరోధకతను పెంచుతాయ్?! మధుమేహం ఉన్నవారు కూడా వీటిని తీసుకోవచ్చని శాస్త్రవేత్తల వెల్లడి- పంటను సాగు చేసి లాభాలు గడిస్తున్న బిహార్ రైతు



సాధారణంగా ఎన్నో రకాల దుంపలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వాటిలో మనం ఎక్కువగా ఉపయోగించే సాధారణ బంగాళదుంపల్లో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయని చాలామంది మితంగా తింటారు. కానీ, బిహార్?కు చెందిన ఓ రైతు పండిస్తున్న 'నీలకంఠ్' అనే కొత్త రకమైన బంగాళదుంపలతో ఆ సమస్య లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. శివుడు గరళాన్ని పీల్చుకున్నట్లే, ఇది శరీరంలో ఉన్న టాక్సిన్లను తీసివేస్తుందని, అందుకే దీనికి 'నీలకంఠ్' అని పేరు పెట్టినట్లు తెలిపారు. వాస్తవానికి దీని రంగు కూడా నీలం లేదా ఊదా రంగులోనే ఉంటుంది. దీని శాస్త్రీయ నామం కూడా 'కుఫ్రి నీలకంఠ్'. దీన్ని సాగు చేస్తున్న రైతు మంచి లాభాన్ని ఆర్జిస్తూ, ప్రజలకు ఆరోగ్యాన్ని కూడా అందిస్తున్నారు. ఈ బంగాళదుంప ప్రయోజనాలు, పంట సాగు గురించి పూర్తి వివరాలను రైతు, ఉద్యాన వన శాస్త్రవేత్తలు తెలియజేశారు.

### శాస్త్రవేత్తలను సంప్రదించి

బిహార్?లోని నలంద జిల్లాకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న మేగి అనే గ్రామానికి చెందిన సురేంద్ర రామ్? అనే రైతు ఈ పంటను సాగు చేస్తున్నారు. 2021 నుంచి ఈ రైతు నీలకంఠ్ బంగాళదుంపలను పండిస్తున్నారు. వీటితో పాటే సాధారణ బంగాళదుంపలు, ఇతర కూరగాయలను కూడా పండిస్తున్నారు. "నా తోటి రైతు నీలకంఠ్ విత్తనాలను హిమాచల్ ప్రదేశ్ నుంచి తీసుకొచ్చారు. ఎలా పండించాలనేది అతడికి తెలియక అమ్మాలనుకున్నాడు. కానీ, నేను వాటిని ఎలాగైన పండించాలని సంకల్పించాను. ఉద్యానవన శాస్త్రవేత్తలను సంప్రదించాను, సోషల్ మీడియాలో అదనపు సమాచారాన్ని తెలుసుకుని పండించాను. చివరికి సాగు విజయవంతమైంది" అని సురేంద్ర రామ్? తెలిపారు. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్, ఝూర?ండ్ రాష్ట్రాల రైతులు కూడా తనతో బంగాళదుంపలను తీసుకెళ్తున్నారని రైతు వెల్లడించారు.

### రసాయనాలు లేకుండానే

నీలకంఠ్ బంగాళదుంపల విత్తనాలు 40 నుంచి 50 గ్రాముల బరువుంటాయి. ఈ పంటను అక్టోబరు 15 నుంచి నవంబరు 15 వరకు. అలాగే, సెప్టెంబరు 20 నుంచి అక్టోబరు 10 వరకు సాగు చేయాలని రైతు సురేంద్ర వివరిస్తున్నారు. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు 10డిగ్రీల నుంచి 35 డిగ్రీల మధ్యలో పంట సాగుకు అనుకూలంగా ఉంటాయని సూచిస్తున్నారు. ఈ పంట పలు రకాల తెగుళ్లను కూడా తట్టుకోగలదని రైతు వివరిస్తున్నారు. సాధారణంగా విత్తిన రోజు నుంచి 80 రోజుల్లో పంట చేతికి వస్తుందని, విత్తనాల కోసమైతే 105 రోజులు పడుతుందని సురేంద్ర వెల్లడించారు. దీనికి రసాయన ఎరువులకు బదులు సహజ ఎరువులనే వినియోగిస్తున్నానని రైతు తెలిపారు. రెగ్యులర్ బంగాళదుంపల కంటే తక్కువ పెట్టుబడితో, ఎక్కువ లాభాన్ని గడిస్తున్నానని రైతు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### నేలను నిస్సారం చేయదు

"సాధారణ బంగాళదుంపలకు రసాయనాలు విరివిగా ఉపయోగించడంతో నేల సారాన్ని కోల్పోతుంది. కానీ, నీలకంఠ్ దుంపలను సహజ పద్ధతిలో పండిస్తుండటంతో నేలను పాడు చేయదు. ఈ రకం బంగాళదుంపలు ఎండి పోయి ముదిరిపోతాయి తప్ప సాధారణ వాటి మాదిరిగా కుళ్లిపోవు" అని హర్నాట్ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త కుమారి విభారాణి తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్(ఐసీఏఆర్), సెంట్రల్ పొటాటో రీసెర్చ్ ఇన్స్?టిట్యూట్(సీపీఆర్?ఐ)లు కలిసి ఈ బంగాళ దుంపలను అభివృద్ధి చేశాయి. ఇవి మెండైన పోషకాలను కలిగి ఉంటాయి. రుచిలోనూ మిగితా వాటికంటే భిన్నంగా, అద్భుతంగా ఉంటాయి. "ఈ రకమైన బంగాళదుంపల్లో అద్భుతమైన ఔషధ గుణాలుంటాయి. ఇవి ప్రాణాంతక వ్యాధులయిన క్యాన్సర్లను నివారించడంలో కూడా దోహదపడతాయి. వీటి పోషకాలన్నీ వాటి తొక్క కింది భాగంలోనే ఉంటాయి. అందుకే వీటిని తొక్కను తీసేయకుండా అలాగే తినాలి" శశాంక్ శేఖర్ సోలంకి, హార్టికల్చర్ సైంటిస్ట్, నూర్సరాయ్.

### యాంటీ ఆక్సిడెంట్లకు పుట్టినిల్లు

నీలకంఠ్ బంగాళదుంపలు శరీరం నుంచి మలినాలను బయటకు పంపి, రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడతాయి. 'ఈ రకమైన బంగాళదుంపలు పూర్తిగా షుగర్? ఫ్రీ కాదు. కానీ, సాధారణ వాటితో పోలిస్తే, కార్బోహైడ్రేట్లు, పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే డయాబెటిస్ ఉన్నవారు కూడా వీటిని పరిమితంగా తీసుకోవచ్చు' అని సైంటిస్ట్? విభారాణి వెల్లడించారు. అలాగే నీలకంఠ్ బంగాళదుంపల్లో ఉండే ఆంథ్రోసైనిన్ కారణంగా అవి నీలం లేదా ఊదా రంగులో కనిపిస్తాయని వ్యవసాయ శాస్త్రవేత్త శశాంక్ శేఖర్ సోలంకి తెలిపారు.

# సెక్రటరీ చేతిలో మోసపోయిన బాలీవుడ్ స్టార్ హీరోయిన్



ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మే 2022 నుంచి ఆగస్ట్ 2024 మధ్య వేదికా శెట్టి రూ.76 లక్షలు విలువ గల నకిలీ బిల్స్ ను తయారు చేసి, ఆ బిల్స్ పై ఆలియా భట్ సంతకాలు తీసుకుని వాటిని తన క్లోజ్ ఫ్రెండ్స్ అకౌంట్స్ లోకి ట్రాన్స్‌ఫర్ చేశారు వేదికా శెట్టి. ఈ రేండేళ్లలో వేదికా శెట్టి అక్షరాలా రూ.76 లక్షలను దుర్వినియోగం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే ఈ విషయంపై ఆలియా భట్ టీమ్ ఈ ఏడాది మొదట్లో కేసు నమోదు చేయగా, కేసు ఫిర్యాదైన తర్వాత నుంచి గత కొన్ని నెలలుగా ఆమె పరారీలో ఉన్నారు. మొత్తానికి పోలీసులు 5 నెలల పాటూ వెతికి వేదికా శెట్టిని బెంగుళూరులో అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో హాజరుపరిచాక అటు పిమ్మట వేదికా శెట్టి పోలీసులు జులై 10 వరకు కస్టడీకి తరలించారు. ప్రస్తుతం ఈ విషయంలో దర్యాప్తు కొనసాగుతంది. వేదికతో పాటూ ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన ఇతర వ్యక్తులపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే వేదికా శెట్టి చేసిన మోసం బయటికొచ్చాక ఆలియా తల్లి సోనీ రజ్దాన్ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఆలియా భట్ కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ఆమె ఆల్ఫా మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా డిసెంబర్ 25, 2025న క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో ఆలియాతో పాటూ శార్వరి వాఘ్ కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇది కాకుండా లవ్ వార్ మూవీలో కూడా ఆలియా నటిస్తున్నారు. వీటితో పాటూ మరికొన్ని సినిమాల కోసం కథలు వింటూ ఆలియా బిజీగా ఉన్నారు.

# మళ్లీ విలన్‌గా మారుతున్న యంగ్ హీరో!




అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా మందాడిలో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. విభిన్నమైన కథలని ఎంచుకుంటూ వరుస విజయాల్ని తన ఖాతాలో వేసుకుంటున్నాడు యంగ్ హీరో సుహాస్. కథాబలమున్న సినిమాలతో నటుడిగా ప్రశంసలతో పాటు వరుస సక్సెస్‌లని సొంతం చేసుకుంటూ యంగ్ హీరోల రేసులో తనదైన పంథాలో దూసుకుపోతున్నాడు. షార్ట్ ఫిలింస్‌తో కెరీర్ ప్రారంభించి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరో ఫ్రెండ్ పాత్రలతో ఆకట్టుకుంటూ వచ్చిన సుహాస్ %-%కలర్ ఫోటోతో హీరోగా అరంగేట్రం చేయడం తెలిసిందే. కెరీర్ ప్రారంభం నుంచి కథాబలమున్న సినిమాలని ఎంచుకుంటూ హీరోగా తన ప్రత్యేకతని చాటుకుంటున్నాడు. రీసెంట్‌గా కీర్తిసురేష్‌తో కలిసి ఉప్పుకప్పురంబు సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సుహాస్ త్వరలో 'ఓ భామ అయ్యో రామ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రాము గోదాల దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమా జూలై 11న థియేటర్లలోకి రాబోతోంది. దీనితో పాటు మరో రెండు సినిమాలు కేబుల్ రెడ్డి, ఆనందరావు అడ్వెంచర్స్‌లలో నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే సుహాస్ మరో సారి విలన్‌గా కనిపించడానికి రెడీ అయిపోయాడు. గతంలో హిట్2లో సైకో విలన్‌గా నటించి ఆశ్చర్యపరిచిన సుహాస్ మరోసారి విలన్ అవతారం ఎత్తబోతున్నాడు. అది కూడా ఓ కమెడియన్ మూవీ కోసం. వివరాల్లోకి వెళితే.. విడుదలై సినిమాతో హీరోగా మారిన తమిళ కమెడియన్ సూరి హీరోగా మందాడి పేరుతో ఓ తమిళ మూవీ రూపొందుతోంది. ఇందులో సుహాస్ విలన్‌గా కనిపించబోతున్నాడు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన 'ఓ భామ అయ్యో రామ 'ప్రీ రిలీజ్ ఈవెంట్లో సుహాస్ వెల్లడించాడు. అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా 'మందాడి'లో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. అంతే కాకుండా ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న హీరోయిన్ మాళవిక తన స్నేహితుల క్రష్ అని తెలపడం విశేషం. ఇటీవల మందాడి ఫస్ట్ లుక్‌ని విడుదల చేయడం దానికి ప్రేక్షకుల నుంచి భారీ స్థాయిలో ఆదరణ లభించడం తెలిసిందే. హిట్ 2లో సైకో విలన్‌గా షాకింగ్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టిన సుహాస్ తమిళ మూవీ మందాడిలోనూ అదే తరహాలో ఆకట్టుకుని శభాష్ అనిపించుకుంటాడేమో వేచి చూడాల్సిందే.

# వర్షాలుంటే అలా..లేకపోతే ఇలా!



పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహరవీరమల్లు' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. జులై 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం పనులు కూడా మొదలయ్యాయి. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహరవీరమల్లు' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. జులై 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం పనులు కూడా మొదలయ్యాయి. వీరమల్లును వీలైనంతగా జనాలకు ఎక్కించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఎక్కడ నిర్వహిస్తారు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు తొలిసారి రిలీజ్ తేదీ ప్రకటించిన నేపథ్యంలో తిరుపతిలో నిర్వహించాలని సన్నాహాలు చేసారు. అధికారికంగా ప్రకటన కూడా చేసారు. కానీ వాయిదా పడటంతో మళ్లీ ఆ చర్చ జరగలేదు. తాజాగా మళ్లీ రిలీజ్ తేదీ ప్రకటించిన నేపథ్యంలో ప్రీరిలీజ్ వెన్యూ ఎక్కడ? అన్న చర్చమొదలైంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత రెండుప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. విజయవాడ లేదా? తిరుపతిలో నిర్వహించాలనుకుంటున్నారట. ఈ విషయాన్ని చిత్ర నిర్మాత ఏ. ఎం. రత్నం తెలిపారు. విజయవాడ వేదిక అవ్వాలంటే ఆరోజు వర్షాలు పడాలి. అప్పుడే ఇన్ డోర్ వేదికగా విజయవాడ అవుతుందన్నారు. వర్షాలు లేకపోతే మాత్రం తిరుపతిలోనే ప్రీ రిలీజ్ నిర్వహిస్తామన్నారు. దీంతో ప్రీ రిలీజ్ వెన్యూ ఎక్కడ అన్నది నాలుగు రోజుల ముందు అధికారికంగా వెల్లడిస్తామన్నారు. అంటే నాలుగు రోజుల ముందు ఏపీలో వాతావరణాన్ని బట్టి వేదికగా ఎక్కడ అన్నది డిసైడ్ చేస్తారు. ఈవెంట్ కు మాత్రం పవన్ కళ్యాణ్ తప్పక హాజరవుతారు. ఇంత వరకూ పవన్ కళ్యాణ్ ఏ ప్రచార కార్యక్రమానికి హాజరు కాని సంగతి తెలిసిందే. ప్రచారానికి సంబంధించిన వ్యవహారమంతా నిర్మాతలు...హీరోయిన్లు భుజాన వేసుకుని మోస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ కు మాత్రం పీకే తప్పక హాజరవుతారు. పవన్ కెరీర్ లో ఇదే తొలి పాన్ ఇండియా సినిమా అన్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్ కంటే ముందే పవన్ రాజకీయాల కారణంగా పాన్ ఇండియాలో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే.

# బ్యాడాస్ ఫస్ట్ లుక్.. సిద్ధు బాయ్ ఈసారి మరింత క్రేజీగా..




స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బ్యాడాస్ అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. టాలీవుడ్‌లో కంటెంట్‌ను బలంగా నమ్మే నిర్మాణ సంస్థల్లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒకటి. వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఈ బ్యానర్ ఇప్పుడు మరో యంగ్ అండ్ ఎనర్జిటిక్ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బ్యాడాస్ అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. 'If middle finger was a man అనే క్యాప్షన్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో సిద్ధు సిగరెట్ వెలిగించుకుంటూ కనిపించారు. చుట్టూ మీడియా కెమెరాలు, అటిట్యూడ్‌తో ఆయన లుక్ అంతా అటెన్షన్‌ను దక్కించుకుంది. టైటిల్ డిజైన్, క్యాప్షన్ ప్రెజెంటేషన్ చూస్తుంటే ఇది సాధారణ కథ కాదనే స్పష్టమవుతోంది. టైటిల్ బోల్డ్ గా ఉండటమే కాకుండా, సినిమా సబ్జెక్ట్ కూడా స్ట్రాంగ్ గా ఉంటుందని సినీ జనాలు అంటున్నారు. ఈ సినిమాకు రవికాంత్ పేరెపు దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'కృష్ణ అండ్ హిజ్ లీల'తో సిద్ధు జొన్నలగడ్డ బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే జోడీ మళ్లీ కలవడంతో అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ సినిమాలో పర్సనాలిటీ మీద పంచ్‌లు పడితే.. ఈసారి హై వోల్టేజ్ రేంజ్ లో ఉంటుందనే భావన క్రియేట్ అవుతోంది. ఈ సినిమాకి కథను సిద్ధు, రవికాంత్ ఇద్దరూ కలిసి రాసినట్టు సమాచారం. కథ, కథనాల్లోనే కాదు.. ప్రెజెంటేషన్‌లోనూ వినూత్నంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారని టీమ్ చెబుతోంది. బడా నిర్మాణ సంస్థలు సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం 2026లో విడుదల కానుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కనుంది. సిద్ధు జొన్నలగడ్డ గతంలో డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలతో మంచి సక్సెస్ అందుకున్నారు. ఆ తరువాత వచ్చిన జాక్ మాత్రం ఆశించిన రిజల్ట్ ఇవ్వలేదు. ఇప్పుడు 'బ్యాడాస్'తో తన మార్క్‌ని మళ్లీ ప్రూవ్ చేసుకోవాలని సిద్ధు చూస్తున్నారు. టిల్లు ఫ్రాంచైజీ తరువాత వస్తున్న మూడో సినిమా కావడం, మాస్ స్టైలిష్ లుక్‌తో రాబోవడం విశేషం. మొత్తంగా, 'బ్యాడాస్' మొదటి లుక్ తోనే బజ్‌ను పెంచేలా చేసింది. పోస్టర్‌లో చూపించిన కాన్సెప్ట్, టైటిల్, డిజైన్ అన్ని గట్స్ ఉన్నవిగా కనిపిస్తున్నాయి. ఇకపై ఒక్కో అప్డేట్‌తో సినిమా ప్రమోషన్ రేంజ్ పెరిగే అవకాశం ఉందనే చెప్పాలి.

# భాగ్య శ్రీ అందుకు వెయిటింగ్..?



కింగ్ డం మాత్రమే కాదు రామ్ సినిమాతో కూడా భాగ్య శ్రీ యూత్ ఆడియన్స్ కి మరింత దగ్గర కానుంది. మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన భాగ్య శ్రీ బోర్స్ ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంది. విజయ్ కింగ్ డం తో పాటు రామ్ తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో నటిస్తున్న భాగ్య శ్రీ ఈ రెండు సినిమాలతో తెలుగులో పాపులారిటీ సంపాధించాలని చూస్తుంది. విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా ఈ నెల చివరన రిలీజ్ అవుతుంది. ఈ సినిమా పై అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కిన కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ రోల్ కూడా ఇంప్రెస్ చేస్తుందని అంటున్నారు. సినిమాలో ఆమె విజయ్ గర్ల్ ఫ్రెండ్ గా కనిపిస్తుంది. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన హృదయం లోపల సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. అంతేకాదు విజయ్ తో భాగ్య శ్రీ లిప్ లాక్ కూడా సూపర్ హిట్ అయ్యింది. భాగ్య శ్రీ తెలుగులో చేసిన తొలి సినిమా మిస్టర్ బచ్చన్ నిరాశపరచింది. ఆ సినిమా ఫ్లాపైనా అమ్మడికి అవకాశాలు వెల్లువలా వచ్చాయి. ఐతే టాలీవుడ్ లో తొలి హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఉంది భాగ్య శ్రీ. అది విజయ్ కింగ్ డమ్ తోనే సాధించాలని చూస్తుంది. కింగ్ డమ్ ప్రమోషనల్ కంటెంట్ చూస్తే తప్పకుండా హిట్టు పడేలా ఉంది. ఐతే ఈ సినిమాతో నిజంగానే హిట్టు పడితే భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది. కింగ్ డం మాత్రమే కాదు రామ్ సినిమాతో కూడా భాగ్య శ్రీ యూత్ ఆడియన్స్ కి మరింత దగ్గర కానుంది. ఈ రెండు సినిమాలు అనుకున్న రేంజ్ సక్సెస్ పడితే భాగ్యానికి ఇక తిరుగు ఉండదని చెప్పొచ్చు. భాగ్య శ్రీ మాత్రం ఈ సినిమాల మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. సినిమాల్లో యాక్టింగ్ తో పాటు గ్లామర్ విషయంలో కూడా వెనక్కి తగ్గని భాగ్య శ్రీ కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల్లో గ్లామర్ షోతో కూడా అలరిస్తుందని తెలుస్తుంది. హిట్టు పడకపోతేనే అమ్మడు ఈ రేంజ్ ఫాం కొనసాగిస్తుంటే ఇక సూపర్ హిట్ పడితే మాత్రం భాగ్య శ్రీ పంట పడినట్టే అని చెప్పొచ్చు.

ఈ రెండు సినిమాల మేకర్స్ మాత్రం వారి సినిమాల ఫలితాల మీద చాలా నమ్మకంగా ఉన్నారు. సినిమాను థియేటర్ లో చూసే ఆడియన్స్ సంఖ్య రోజు రోజుకి తగ్గుతుంది. అందుకే సినిమాను ప్రేక్షకులకు చేరవేసేందుకు మేకర్స్ బీభత్సమైన ప్రమోషనల్ యాక్టివిటీస్ ప్లాన్ చేస్తున్నారు. ఈమధ్య వచ్చిన కుబేర తో కాస్త థియేటర్లు సందడిగా కనిపించాయి. మళ్లీ లాస్ట్ వీక్ సినిమాలేవి మెప్పించలేదు. మళ్లీ థియేటర్లు కళకళలాడాలంటే హిట్టు బొమ్మ పడాలి. ఈ నెల 24న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు వస్తుంది. పవర్ స్టార్ ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వీరమల్లు సినిమాపై ట్రైలర్ ఇంకాస్త అంచనాలు పెంచింది. క్రిష్ మొదలు పెట్టిన ఈ సినిమాను జ్యోతి కృష్ణ పూర్తి చేశాడు. సినిమా ట్రైలర్ ముందు వరకు పెద్దగా బజ్ లేదు కానీ ట్రైలర్ రిలీజ్ తర్వాత సినిమా పై క్రేజ్ ఏర్పడింది. ఈ సినిమాతో పవర్ స్టార్ ఫ్యాన్స్ హంగామా థియేటర్ల దగ్గర ఒక రేంజ్ లో ఉండబోతుందని చెప్పొచ్చు. ఇక ఈ సినిమా తర్వాత ఈ నెల చివరి రోజున అంటే జూలై 31న విజయ్ దేవరకొండ కింగ్ డం వస్తుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కిన కింగ్ డమ్ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కూడా సినిమాపై భారీ హైప్ తెచ్చింది. ఈ సినిమా తప్పకుండా విజయ్ కి హిట్ ఇచ్చేలా ఉంది. సో ఈ సినిమా కూడా థియేటర్ల దగ్గర ఆడియన్స్ సందడి కనిపించేలా ఉంది. ఈ రెండు సినిమాల మేకర్స్ మాత్రం వారి సినిమాల ఫలితాల మీద చాలా నమ్మకంగా ఉన్నారు.

# షాలిని కంబ్యాక్ ఎప్పుడు..?




ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అర్జున్ రెడ్డి సినిమాతో సక్సెస్ కొట్టిన విజయ్ దేవరకొండ మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. ఐతే ఆ సినిమాలో హీరోయిన్ గా నటించిన షాలిని పాండే మాత్రం కెరీర్ లో సక్సెస్ అవ్వలేకపోయింది. షాలిని తెలుగులో కొన్ని సినిమాలు చేసినా ఆమెకు అంతగా క్రేజ్ రాలేదు. కాస్త బొద్దుగా మారడం సమస్య అయ్యిందని గుర్తించిన ఆమె స్లిమ్ గా మారి షాక్ ఇచ్చింది. ఐతే అలా మారినా కూడా అమ్మడికి ఛాన్స్ లు రావట్లేదు. షాలిని కంబ్యాక్ ఎప్పుడు ఇస్తుందా అని ఆమెని ఇష్టపడే ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అటు కోలీవుడ్, బాలీవుడ్ లో అమ్మడు చేసిన ప్రయత్నాలు కూడా వర్క్ అవుట్ కాలేదు. ముఖ్యంగా బాలీవుడ్ లో ఎలాంటి సినిమా అయినా, పాత్ర అయినా చేస్తూ వస్తుంది షాలిని కానీ ఎందుకో ఆమెకు అక్కడ లక్ కలిసి రావట్లేదు. టాలీవుడ్ పై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తుంది షాలిని. ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అందుకే షాలిని ఇక్కడ మళ్లీ ఫాం లోకి రావాలని, వరుస ఆఫర్లు అందుకోవాలని ట్రై చేస్తుంది. షాలిని పాండే తిరిగి సినిమా అవకాశాలు అందుకుంటే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే. పుష్ప లో శ్రీవల్లి ఛాన్స్ కోసమే షాలిని స్లిమ్ గా మారిందన్న టాక్ సోషల్ మీడియాలో నడుస్తుంది. ఆ వార్తల్లో నిజం ఎంతో తెలియదు కానీ పుష్ప శ్రీవల్లి ఛాన్స్ షాలిని అందుకుని ఉంటే సినిమా వల్ల ఆమెకు డబుల్ క్రేజ్ ఏర్పడేది. కానీ శ్రీవల్లిగా రష్మిక కూడా అదరగొట్టేసిన విషయం తెలిసిందే. సినిమాల్లో ఛాన్స్ లు రావడం అనేది చాలా కష్టం. హిట్ ఫాం లో ఉంటే ఏమో కానీ ఫ్లాపులు పడ్డాక తిరిగి అవకాశాలు దక్కించుకోవడం కష్టమే. సినిమాలు చేస్తూ ఫోటో షూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది షాలిని. మళ్లీ విజయ్ దేవరకొండ లాంటి హీరో సినిమాల్లో నటిస్తే కానీ షాలిని తిరిగి ఫాం లోకి వచ్చే అవకాశం ఉండదు. ఐతే విజయ్ షాలిని కాంబో సినిమా వచ్చే ఛాన్స్ ఉందా.. అర్జున్ రెడ్డి కాంబినేషన్ రిపీట్ చేస్తే ఆడియన్స్ చూస్తారా అన్నది తెలియాల్సి ఉంది. షాలిని పాండే మాత్రం ఏమాత్రం ఫోకస్ షిఫ్ట్ అవ్వకుండా టాలీవుడ్ లో ఛాన్స్ ల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com